necessary that we should bring to bear all our influence on the Centre and see that a heavy industry which could absorb five to ten thousand people is installed. By this way alone, I think, we will be able to solve the problem of unemployment.

According to the 'Explanatory Memorandum on the Budget for 1960-61,' prepared by the Finance Secretary, certain facts have come to light. The budget estimate for 1958-59 on revenue account is Rs. 4512.07 lakhs for Andhra, and Rs. 2692.20 lakhs for Telangana. But the accounts for 1958-59 reveal that the revenue is only Rs. 4112.92 for Andhra and Rs. 2639.31 lakhs for Telangana. That there is a difference of Rs. 399.11 lakshs in the collection of revenue in Andhra and about Rs. 52.00 lakhs in Telangana is clear. On the Expenditure side, the budget figures are Rs. 4512.83 lakhs for Andhra and Rs. 2653.47 lakhs for Telangana. The accounts for 1958-59 reveal that an amount of Rs. 8.0 lakhs was collected less in Andhra. This is due to the fact that the collections are nearer to the estimates in Telangana; they are far from it in Andhra. As a protaganist of Visalandhra, it is neither my aim nor purpose to differentiate or discriminate between one area and another. But the fact remains that while surplus have mounted on Telangana side, deficits have accrued from Andhra. It is therefore necessary that the Government should initiate steps to see that all the amounts are expended properly and rigorously in the case of Telangana.

In the total revenue receipts of Rs. 8218.03 lakhs for the whole State for 1960-61, the contribution of sales tax is over Rs. 1125.0 lakhs, i.e. about one-seventh of the total revenue receipts. It is by far the biggest and largest contribution to the State exchequer. Then comes 'Land Revenue'. The collection charges of sales tax is about Rs. 46.0 lakhs where the collection of about Rs. 9.40 crores land revenue costs about Rs. 3.29 crores and the net revenue is only Rs. 6.10 crores. This disparity in income clearly indicates that the biggest tax-payer to our exchequer today is general



sales tax. Unfortunately this class of tax-payers are badly neglected. They have been looked down upon by the officialdom. But, I must pay my special tribute to the hon. Finance Minister who is very popular for quickly responding to the sentiments of the people against the obnoxious clauses which the Government wanted to introduce and which, at the instance of the hon. Finance Minister, were withdrawn. In the cross-section of society today, there is not a single class which has not derived any benefit from the Government. This being the case, yet the mercantile class remains neglected, despised and discouraged. In this context, I would like to point out one measure which I wish the hon. Finance Minister would persuade himself to accept. We have set up industrial corporations for the development of industry. The petty merchant right from a Panwala to a multi-millionnaire depends on either the banks or Marwadis or others for their capital. Just as we want to help the growth of industries by setting up certain corporations, if we can create a financial corporation for the commercial class and give them the necessary impetus, I am sure they will earn more, they will save more by way of interest and they will try to show more turnover and thus augment the resources of the Government. It is fully justified and just that the Government should think in terms of helping this class which is the biggest tax-payer today.

*శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం-జనరల్):— అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెటును నేను సమర్థిస్తున్నాను. స్పీకరుగారు 'పద్మభూషణ్' బిరుదము పొందినందుకు యీ సందర్భంలో వారిని కూడ అభినందిస్తున్నాను.

ఇక్కడ ముఖ్యమంత్రిగా పనిచేసిన శ్రీ సంజీవరెడ్డి గారు అత్యంత సమర్థవంతంగా రాష్ట్ర వ్యవహారాలను నిర్వహించారని ఢిల్లీ నాయకులు గుర్తించి వారిని ఢిల్లీకి పిలిపించుకోవడం కూడ మనకు గర్వకారణమని నేను భావిస్తున్నాను. అన్నిటికంటె ముఖ్యంగా శ్రీ సంజీవయ్యగారు ముఖ్యమంత్రి కావడం, వారి మంత్రివర్గంలోకి ఒక స్త్రీని తీసుకోవడం జరిగింది. ఈ గొప్పదనం వారికి దక్కినందుకు వారిని కూడ నేనభినందిస్తున్నాను.

ఇక, 3, 4 రోజుల నుంచి యీ బడ్జెటుపై చర్చలు జరుగుతున్నాయి. గౌ॥ సభ్యులు ఎన్నో ముఖ్యమైన విషయాలను ప్రభుత్వ దృష్టికి తేవలసిన అవసరం ఉంటుంది. మా ఖమ్మం వంటి వెనుకబడిన జిల్లాలను గురించి చెప్పవలసిన విషయాలెన్నో ఉంటాయి. అయితే యీ మధ్య ఖమ్మంలో జరిగిన ఒక సంఘటన గురించి ప్రతిపక్షనాయకులు, సభ్యులు పదేపదే ఉచ్చరిస్తూండడం వల్ల దాని కొరకు కొద్దికాలము వినియోగించి, తరువాత మిగతా విషయాలను తెలుపుతాను. శ్రీ సుందరయ్య గారు శ్రీ సంజీవయ్య గారి ఉపన్యాసం గురించి చెప్పారు. ఆ ఉపన్యాసం గురించి శ్రీ వెంకన్న కూడ ఎంతో ఉద్రేకంగా మాట్లాడారు. అందులో సత్యదూరమైన కొన్ని విషయాలున్నాయి. అవి, తరువాత కల్పింపబడినవే. ముఖ్యమంత్రిగా ఉన్నవారు అబద్ధాలు ఆడవలసిన అవసరం లేదు. ముఖ్యమంత్రి అయినవారు [illegible] ప్రజల అభిమానం [illegible] వారనే మూర్తిత్వంలో మన సంజీవయ్యగారుండరని నేను భావిస్తున్నాను. అనాడు శ్రీ సుదర్శనరావు అనే శాసనసభ్యులున్నారు. నేను కూడ ఉన్నాను. ఇంకా, ఇతర శాసనసభ్యులు కూడ ఉన్నారు. శ్రీ సంజీవయ్య గారు ఎప్పుడూ కూడ "కమ్యూనిస్టులను నల్లులవలె నలపండి, చంపండి, పొడవండి, నిర్మూలన చేయండి" అని అనలేదు. ప్రతిపక్ష సభ్యులు నిరూపించగలిగినట్లయితే చెప్పాలి. నేను challenge చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు పర్యటన చేసిన చోట్లకు, మీరు కూడ వెళ్ళి speeches ను tape record చేయించుకొని, నిరూపించినట్లయితే అర్థం ఉంటుంది. 'నల్లుల్లా నలపండి' అని నేననలేదు అని ముఖ్యమంత్రి గారు అంటుంటే 'అన్నారు' అని వారు అంటే — — ఇక దానికి argument కూడ ఉంటుందో? ఉండదో చెప్పడం కష్టం.

శ్రీ వి. ధర్మబిక్షం (నల్గొండ) :— విచారణ జరపాలని కోరినాము కదా! ఆ మాటమీదనే ముఖ్యమంత్రి గారు, గౌరవ సభ్యురాలు కూడ నిలబడితే తెలుస్తుంది.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— విచారణ కమిటీలు వేయాలంటే, ఇక ప్రతి మంత్రికీ ఒక విచారణ సంఘాన్ని వేస్తూ ఉండమని అడుగుతూ ఉంటారు.

శ్రీమతి ఎ. కమలాదేవి (ఆలేరు) :— Challenge చేస్తున్నారు కదా! విచారణలేకుండా ఎట్లా prove కావాలి?

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— శ్రీ వెంకన్న శాసనసభలోని సభలో ముఖ్యమంత్రి గారు కొరడాను గురించి ఏదో చెప్పారన్నారు. మరి, అందులో ఏమి తప్పు ఉన్నదో నాకు అర్థం కావడం లేదు. పనిచేయకుండా, నిర్రాణమై వుంటే కాంగ్రెసు కార్యకర్తల మీద కొరడాను ఉపయోగించాలంటే దాంట్లో తప్పు ఏమిటో నాకు బోధపడడం లేదు. మనం ఇక్కడ ఆఫీసర్లు సరిగా పనిచేయడం



లేదని, corruption ఉన్నదని చెబుతూ ఉంటాము. అటువంటప్పుడు వారిచేత సక్రమంగా పనిచేయించడం కోసం, ముఖ్యమంత్రిగారు హెచ్చరించడంలో తప్పేము న్నదో కూడ నాకు అర్థం కావడం లేదు. ప్రజాస్వామిక శక్తులకు విరుద్ధంగా దుశ్చర్యలను సాగించే వారిపై కొరడానుపయోగించాలనడంలో కూడ తప్పు కనిపించుట లేదు. ఇక్కడ అబద్ధాలాడవలసిన అవసరం మాకు కనుపించటం లేదు. అబద్ధాలు ఆడలేదు. ఆయన యథార్థంగా అన్నమాటలు వినిటంటే ఎవరు దుశ్చర్యలు చేసినప్పటికిని, దౌర్జన్యానికి పూనుకొన్నప్పటికిని ప్రభుత్వం సహించదని. ఆ విధంగా చెప్పడంలో తప్పు ఏమీ నాకు కనిపించడం లేదు. ఆ విధంగా చెప్పడం సబబు అని కూడా నేను భావిస్తున్నాను.

శ్రీ [illegible] ( [illegible] ) :— శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారు [illegible] మున్న చెప్పిన దానికి నేను చెప్పినదానికి తేడా వస్తున్నది. వాదిస్తే నిజం ఎంతవరకు జరిగిన్నదో అవిడ ఆలోచించవచ్చు. టేపు రికార్డర్ తీసుకువస్తే ఈ భాషణలు వమిటో తేలిపోతాయి.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— టేపు రికార్డరు తీసుకురావచ్చును. న్యాయంగా చూస్తే — వెంకన్నగారు ఆ మీటింగులో ఎక్కడా కనిపించలేదు. నేను కూడా ఆ మీటింగులో వున్నాను.

శ్రీమతి ఎ. కమలాదేవి :— మినిష్టర్లందరిదగ్గర కూడ్చుంటే కనిపిస్తారా?

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— ఇటువంటి విషయాలలో సమయం వృధా చేసేదానికంటె జిల్లా అభివృద్ధికి కావలసిన ముఖ్యమైన పనులను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని నేను భావిస్తున్నాను. తెలంగాణాయే ఎంతో వెనుకబడిన ప్రాంతం; అందులో ఖమ్మం జిల్లా ఎంతో వెనుకబడిన జిల్లా. ఇదివరకు వరంగల్ జిల్లాలో కలిసి ఉండేది. వసిలేటు అయిన తరువాతకూడా అన్ని విషయాలలోనూ — ఇరిగేషన్, స్కూళ్ళు, హరిజనులకు ఇండ్ల స్థలాలు, రోడ్లు, అన్నింటిలో — ఖమ్మం జిల్లా వెనుకబడే వున్నది. ఫిబ్రవరి 16వ తారీఖున 'డక్కన్ క్రానికల్' పత్రికలో ఎడిటోరియల్ కూడా వ్రాశారు — ఖమ్మం జిల్లా వంటి వెనుకబడిన జిల్లాల విషయమై ప్రభుత్వం ఎంతో కృషి చేయవలసి ఉన్నదని, అటువంటి జిల్లాల అభివృద్ధికి పూనుకునేటప్పుడు నగిసంతదబ్బు వస్తుందా లేదా అనేది ముఖ్యమైన విషయం కాదని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఈ జిల్లాలో ఇరిగేషన్ సౌకర్యాలను వృద్ధిచేయడానికి ఎన్నో అవకాశాలున్నాయి. రోడ్లను కూడా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. హరిజనులు, ఇతర వెనుకబడిన తరగతుల వారి నివాసస్థలాలు చాలా ఘోరంగా ఉన్నాయి. స్థలాల ఎలాట్‌మెంటు

మెంటులో efficiency బాగా పెరిగే నిమిత్తం entire police force re-organization విషయం ఆలోచించవలసిందిగా ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. Court Fees Act లో deductions and remissions అని కొన్ని సందర్భాలలో ఉన్నవి. ప్రజలు కొన్ని డిపార్టుమెంటులకు పెట్టుకునే అర్జీలపై కోర్టుఫీజు అవసరంలేదని ఉన్నప్పటికీకూడా పోలీసు అధికారులకు పెట్టుకునే దరఖాస్తులమీదకూడా కోర్టుఫీజుస్టాంపులు అంటించాలనేది చాలా శోచనీయమైన విషయం. వెనుకటి సెషన్‌లో question hour లో ఈవిషయం ఉదయించినపుడు నేను గట్టిగావాదించాను. స్వర్గీయ కళా వెంకట్రావుగారు ఎక్కడో స్టాంపు యాక్టులో ఉన్నది, మరొక యాక్టులో ఉన్నదని అన్నపుడు కోర్టుఫీజు యాక్టులో వున్న reductions and remissions అనే అధ్యాయాన్ని తీసి పోలీసువారికి పెట్టుకునే పిటిషన్లకు కోర్టు ఫీజు అవసరంలేదని వారికి నిరూపించాను. శాంతిభద్రతల రక్షణ పోలీసువారిమీద ఉన్నది. పోలీసువారికి పెట్టుకునే అప్లికేషన్ల మీద కోర్టు ఫీజు అడగడం చాలా అన్యాయం. నిజానికి ముఖ్యమంత్రిగావున్న సంజీవయ్యగారు statute ప్రకారం ఏ reliefs కావాలని అప్లికేషన్ పెట్టుకుంటే కోర్టు ఫీజు కట్టాలని ఉన్నదో అట్టి సందర్భాలలో తప్ప statutory అవసరంలేనపుడు ప్రజలు ప్రభుత్వానికి పెట్టుకునే అన్ని పిటిషన్లమీద కోర్టు ఫీజును తీసివేయాలని కోరుతున్నాను. రాజ్యాంగ చట్టం ప్రతి వ్యక్తికి సమానత్వాన్ని ఇచ్చింది— జాతి, మత, వర్గ తారతమ్యం లేకుండా సమానత్వాన్ని ఇచ్చింది. అలాంటి పరిస్థితులలో ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా హరిజనుడైన సంజీవయ్యగారు రావడం రాజ్యాంగ చట్టంలోని ప్రొవిజన్సు అమలుకు నిదర్శనమని చెబుతూ ఈ అవకాశాన్ని ఇచ్చిన అధ్యక్షులవారికి నా కృతజ్ఞత తెలుపుతున్నాను.

*శ్రీ బి. అప్పలస్వామి (అమలాపురం-రిజర్వుడ్): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ బడ్జెటు సమావేశ సందర్భంలో ఈ సంవత్సరం ఒకటి చెప్పవలసి ఉంది. మన స్పీకరుగారికి పద్మభూషణ్ బిరుదం, సంజీవరెడ్డిగారికి అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షపదవి, ఒక హరిజనునికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి లభించిన ఈ సమయంలో— బడ్జెటు సందర్భంలో మాట్లాడే అవకాశం కలిగినందుకు సంతోషిస్తున్నాను.

శ్రీ బి. రామకృష్ణారెడ్డి (కావలి): మైకుముందు మాట్లాడండి, లేకపోతే మాకు వినబడడంలేదు.

*శ్రీమతి ఎ. కమలాదేవి (ఆలేరు): కరెంటు లేదుకాబట్టి మైకులు పని చేయడంలేదు. వ్రాసుకునేవారికి కష్టంగా ఉంటుంది కాబట్టి ముందుకువచ్చి మాట్లాడండి.



శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి): కరెంటు వచ్చేవరకు వాయిదా వేస్తే బాగుంటుంది.

టెంపొరరీ చైర్మన్ (శ్రీ పి. నరసింగరావు): కరెంటు వచ్చేవరకూ 10 నిముషాలు అడ్జర్న్ అవుదాము.

*(The House adjourned till Fifty Minutes past Eleven of the clock).*

The House re-assembled at Fifty Minutes Past Eleven of the Clock.

*(Sri P. Narasinga Rao in the Chair)*

*శ్రీ బి. అప్పలస్వామి: అధ్యక్షా, ఈ బడ్జెటు సమావేశములో ఆంధ్రప్రదేశ్ పరిపాలనలో ఒక నూతనశకము ఏర్పడినదని చెప్పక తప్పదు. ఆంధ్రప్రదేశ్ నుంచి శ్రీ సంజీవరెడ్డిగారు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు అవడము మన స్పీకరుగారు పద్మభూషణ బిరుదాంకితము పొందడము ఒక హరిజనుడు ముఖ్యమంత్రిపదవి స్వీకరించడము ఒక నూతన శకమునకు చిహ్నములని చెప్పక తప్పదు. అయితే బడ్జెటుమాత్రము యథాతథముగా లాంఛనప్రాయముగా ప్రతిసంవత్సరం తయారుచేసే బడ్జెట్టేగాని ఇందులో ఏమీ క్రొత్తదనము కనపడదములేదు. బడ్జెటును విమర్శించుటకుగాని, దానిని మెచ్చుకొనుటకుగాని నాకు శక్తి లేదు. ఎందుచేతనంటే అందులో ఉండే మంచిచెడ్డలను గ్రహించడము చాలాకష్టము. 1952వ సంవత్సరమునుంచీ నేను శాసనసభ్యునిగా ఉంటున్నాను. ఈ బడ్జెటు యథాప్రకారముగా అంకెలగారడే తప్పితే అందులోని మంచి చెడ్డలను తెలుసుకునేశక్తి ఇంకా నాకు కలుగలేదు. బడ్జెటుఅంటే సాధారణముగా ఒక సంసారి ఖర్చుపెట్టుకునే ఖర్చు సంపాదించే ఆర్జనతో కూడుకున్నట్లుగనే ఆంధ్రప్రదేశ్ బడ్జెటుకూడా అంతేననుకుంటాను. అందువల్ల సంసారి ఖర్చుపెట్టుకునే ఖర్చు, సంపాదించే సంపాదన ఎంత న్యాయముగా, మర్యాదగా, పొదుపుగా ఖర్చుపెట్టుకుంటాడో మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆరకముగా ఉండాలని అనుకుంటాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వచ్చినతరువాత చాల విషయములలో అభివృద్ధి చెందినమాట వాస్తవమే, అభివృద్ధి చెందుతుంది: చెందాలి. అయితే కష్టపడేవారికష్టాలలో, సుఖపడేవారి సుఖాలలో ఏమయినా మార్పువచ్చిందా అంటే ఆమార్పు నాకేమీ కనబడడములేదు. ఒకవిషయం చెప్పాలి. పంట పండించే రైతుల శ్రేయస్సును అభిలషిస్తున్నట్లుగానే వ్యవసాయ కూలీల ఎడలను, కార్మికులకు యజమానులకు మధ్యగల తారతమ్యమును చూపిస్తున్నరా అంటే అది నాకు కనపడడంలేదు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత అనేక విషయములలో ముందడుగు వేస్తున్నామని అనుకుంటున్నాను.

అపరాధానా అని శాసనము వుంది. పోలీసువారు prohibition విషయములో కేసులు పెడుతున్నామని అంటున్నారు. అంటరానితనాన్ని నిర్మూలించుట కొరకు పెట్టిన శాసనాన్ని ఎంతవరకు పోలీసువారు ఆచరించారు. ఎన్ని కేసులు పెట్టారు అని చూస్తే సున్న అని తెలుస్తుంది. పోలీసువారు గాని, శాసనములు గాని ఈ అంటరానితనాన్ని నిర్మూలించి, జాతిని అభివృద్ధిపరచడానికి పనికిరావని చెప్పగలను. పట్టి కాగితాల మీదనే వుంటాయి. జాతి నాశనమైపోతోందని తెలుసుకొని, హృదయ పరివర్తన పొంది ఆచరణలో పెట్టుట అవసరము. ఇక విద్యా వైద్య విషయాలు చూడండి. విద్యా విషయములో చాలమంది హరిజనులకి scholarships ఇస్తున్నారు. అవి సకాలములో వస్తున్నవా లేదా అని చూడడములేదు. మార్చి నెలాఖరుకు గాని ముట్టడంలేదు. Certificate లతో నిమిత్తము లేకుండా ప్రతి హరిజనుడికి scholarships ఇచ్చి ప్రోత్సహించాలని కోరుతున్నాము. చదువుకొనిన విద్యార్థికి ఉద్యోగము లభింపచేయాలని కోరుతున్నాను. Engineering College లలో గాని, Medical College లలో గాని చదువుకొనుచున్న విద్యార్థి మానవత్వంలేకుండా వర్తించిపోతున్నారని చెప్పకతప్పదు. Engineering College లో గాని, Medical College లో గాని ఒక కుర్రాడు చదువుకొంటూ తెల్ల పంట్లాము, షోక్కా వేసుకొని వెడుతున్నాడు అనుకోండి. M. A. చదువుకొని విద్యను సంపాదించుకొన్న ఉపాధ్యాయుడు ఎంత హీనముగా చూస్తున్నాడో ఆలోచించి చూడండి. గవర్నమెంటు డబ్బు పుచ్చుకొని చదువుతున్న విద్యార్థి అని హేళనచేస్తున్నాడు. అప్పుడు ఆ విద్యార్థి అంతరాత్మ ఎంత కుంటుపడుతుందో ఆలోచించండి. 'మేము పన్నుల రూపముగా కట్టే డబ్బు మీరు అపహరిస్తున్నారని' ఈ హరిజన విద్యార్థుల మీద అభాండము వేస్తున్నారు. ముక్కోటి ఆంధ్రులలో ఒక కోటి హరిజనులున్నారు. ఒక్కొక్క హరిజనుడి కొరకు ఒక్కొక్క రూపాయి ఖర్చు పెట్టండి. ప్రతి హరిజనుడు ఒక్కొక్క రూపాయి పన్ను కడుతున్నాడని చెప్పగలను. ఒక్క రూపాయే కాదు. రు. 100 లు పన్ను కూడ కట్టేవారున్నారు. ఇక బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసు విషయము. అభివృద్ధి పనులకు ఎన్నో కోట్లు ఖర్చుపెడుతున్నారు. 28 కోట్లకి రు. 6 వేలు ఖర్చుచేశారని ఈ మధ్య ప్రశ్నోత్తరముల సమయములో చెప్పుకొన్నాము. అయితే ఈ అభివృద్ధి పథకాల మాలపల్లెల్లో ఎంతవరకు జరిగింది. తారు రోడ్లు వున్నచోటనే సిమెంటు రోడ్లు వేస్తున్నారు. తెల్లరంగు వేసిన స్కూళ్ళకు ఏ నీలిరంగో వేస్తున్నారు. గోదావరి జిల్లా ప్రాంతములో మాలపల్లెలు వూరికి రెండుమూడు ఫర్లాంగుల దూరములో వుంటాయి. నిత్యావసర వస్తువులయిన ఉప్పు, చింతపండు కొనుక్కోవడానికి కూడ వూళ్ళోకి రావలసివుంటుంది. కనీసము జబ్బు ఎక్కువ తెనంటే కూడ వూళ్ళోకి రావాలి. ఆ మాలపల్లినుంచి వూళ్ళోకి రావడానికి రోడ్లు వేశారా



అంటే అదీ లేదు. మాలపల్లిలో కూలిపోతున్న బడికి కప్పువేశారా, మాలపల్లి ప్రజలకి వైద్యశాలను పెట్టించారా అని అడుగుతున్నాను. కడుపునిండా గారెలు తిన్నవానికే మూరెడు పెడితే ఎంత అసహ్యముగా వుంటుందో అలాగే అభివృద్ధి చెందిన గ్రామాలకే అభివృద్ధిచేస్తూంటే ఏమి అభివృద్ధి కనపడదు. ఈ అభివృద్ధి ప్రణాళికలను మాలపల్లెకి విస్తరింపచేయండి.

*శ్రీమతి వి. కమలాదేవి: అధ్యక్షా, పూజనీయులైన మన సభాపతిగారికి రాష్ట్రపతి పద్మభూషణ బిరుదు ఇచ్చినందుకు నా అభినందనలు. అదేవిధముగా శాసనసభలోని స్త్రీలలో ఒకరికి మంత్రిపదవి ఇచ్చినందుకు అభినందనలు చెప్పుతున్నాను. ఈ డిమాండుపైన రెండు రోజుల నుంచి చర్చ జరుపుతున్నాము. కొంతమంది గౌరవసభ్యులు చెప్పినట్లు ప్రశ్నలకు జవాబులుచెప్పు సందర్భములో మంత్రులు నూతన మంత్రులు కావచ్చు, ఎక్కువ అనుభవము లేకపోవచ్చు. వారు ఈ సభకు వచ్చేముందు జవాబులను చదువుకొనిరావడము అవసరము. అలా చదువుకొనివచ్చి ఏ మంత్రి ప్రశ్నకు ఆ మంత్రే సమాధానము చెప్పడము అవసరమని అనుకొంటాము. ఒక మంత్రి సమాధానము చెప్పేటప్పుడు ఇంకొక మంత్రి జోక్యము కల్పించుకోవడము మంచిదికాదు. మేము Lady Minister గారిని ప్రశ్న వేశాము. ఆమెకు సమాధానము చెప్పశక్తి వుంది. శాసనసభ ప్రారంభమైనప్పటి నుంచి ఆమె శాసనసభ్యురాలు. అనుభవమున్నది, ఆమె బాగా చదువుకొన్నది. వారినే సమాధానము చెప్పాలని కోరుకొంటాము. వారికి తెలియని విషయాలు వున్నట్లయితే అంతకుముందు ఆ డిపార్టుమెంటులో వున్న మంత్రిగారు సమాధానము చెప్పడము ఉచితమని అనుకొంటాము. 2, 3 మాసాల క్రితము అయిపోయినవాటికి కూడ ఇంకా కాలేదని సమాధానము చెప్పడము జరుగుతున్నది. ఈమధ్య ధర్మలింగంగారు Road gang workers కి డబ్బు ఇవ్వడము విషయములో ఒక ప్రశ్న వేస్తే వెంటనే పరిష్కారము చేస్తామని మంత్రిగారు సమాధానము చెప్పారు. కాని అదింకా పరిష్కారమైపోయి వారికి డబ్బు ఇవ్వడం కూడ పూర్తిఅయింది. ఎప్పటికప్పుడు సరియైన జవాబులు మాకు చెప్పాలని కోరుతున్నాను. నల్గొండ జిల్లాకు సంబంధించిన సమస్య వచ్చినపుడు అక్కడ కమిటీలో unsocial elements ను పెట్టినని మంత్రిగారన్నారు. అసెంబ్లీకి శాసన సభ్యులుగా ఎన్నుకోబడి, శాసన సభ్యులుగా వున్నప్పుడు వారిని unsocial elements అని మంత్రిగారు అనడము అంత సబబుగాదు. అటువంటి మాటలు మంత్రిగారు ఉపయోగించుకోకూడదని అనుకొంటున్నాను. ప్రతి డిపార్టుమెంటులోను జాగు ఎక్కువగా వున్నది. మా గ్రామములో పాఠశాలని కట్టాలని 10 వేల రూపాయలు sanction చేశారు. అక్కడ భూమి తగాదాలో పడింది. 21-10-57 న మంత్రిగారు

stay ఇచ్చారు. 24-10-59 న మంత్రిగారు వారివద్దనున్న కేసునే రెవెన్యూ బోర్డుకి పంపించారు. రెవెన్యూబోర్డు ఇచ్చిన orders కు వ్యతిరేకముగా మంత్రిగారు stay ఇస్తూ, మంత్రిగారు పరిష్కారము చేయకుండా 2 సంవత్సరముల తరువాత తిరిగి రెవెన్యూబోర్డుకే పంపించడము జరిగింది. కాని ఇంత వరకు పరిష్కారము కాలేదు. మంత్రిగారి లెవెల్‌లోనే ఇంత జాగు జరిగితే క్రింది లెవెల్‌లో ఎంత జాగు వుంటుందో ఆలోచించాలి. భువనగిరి చాలా వెనుకబడిన తాలూకా. అక్కడ నీటి వసతు లేమీ లేవు. గందమల్లచెరువు అని ఒక చెరువు వుంది. దానిని మరమ్మత్తు చేయుటకు మొదటి పంచవర్ష ప్రణాళిక కాలములో డబ్బును sanction చేశారు. కొంత పని జరిగిన తరువాత contractor చనిపోయాడు. తరువాత ఆ department అయినా take up చేసి పని చేయడములేదు. 1956 లో చిన్న చిన్న కుంటలను మరమ్మత్తు చేయుటకు సర్వే చేయడము జరిగింది. లింగంపేట, జనగాము, జంగంపల్లి మొదలైన గ్రామాలలో సర్వేచేసి, వారు contribution కట్టినట్లయితే వాటికి repairs జరుగుతాయని చెప్పడము జరిగింది. 1957 లో వాటికి contribution కట్టడం జరిగింది. ప్రతి ప్లానింగు కమిటీలోను మేము ఈ సమస్యను ఎత్తుతూనే వున్నాము. దానికి డబ్బు sanction అయింది. అది ఎవరికి ఇవ్వాలనేది తేలక ఇవ్వలేదు. 15 రోజుల క్రితము ఒకటి ఇచ్చారు. ఇంక రెండు ఇవ్వాలి. ఈవిధముగా ప్రభుత్వ డిపార్టుమెంటులలో జాగు జరగడము సరియైనదికాదు. హరిజనులు ఇండ్ల స్థలాలకొరకు applications పెట్టుకొన్నారు. 10 సంవత్సరములయినా పరిష్కారముకాని ఉదాహరణ లెన్నో వున్నాయి.

ఇవన్నీ ప్రశ్నల సందర్భంలో రావటం జరిగింది. కాని వాటిని ఇంత వరకు సరిగా పరిష్కారం చేయలేదు. 10 సంవత్సరాల పిదప కూడా తిరిగి పట్టాదారు objection raise చేయటం జరుగుతోంది. పట్టా భూములలో ఈ ప్రభుత్వం అధికారంలోనికి రాకముందే ప్రజలు ఆ భూములలో ఇండ్లు కట్టుకోవటం జరిగింది. ఆ విధంగా ఇండ్లు కట్టుకొన్న భూములపై ప్రభుత్వం పన్ను వసూలుచేస్తున్నది. దానిని మాఫీ చేయాలనీ ఆ భూములు గల గ్రామాలను గ్రామకంఠాలుగా మార్చాలనీ మేము పదేపదే కోరాము. "ఆ విషయంలో మేము చేయవలసింది ఏమీలేదు. ప్రభుత్వ పర్మిషన్ లేకుండా కట్టుకొన్నారు కాబట్టి వసూలుచేయాలి" అని రంగారెడ్డిగారు చెప్పారు. ఈ ప్రభుత్వం రాక ముందు గ్రామకంఠాలు లేవు. ఒక పెద్ద కుటుంబంలోనే 4, 5 కుటుంబాలు కలవడం జరిగింది. గ్రామకంఠాలు లేనప్పుడు పట్టా భూములలో ఇండ్లు కట్టు కొన్నప్పుడు వాటికి పట్టాలు ఇచ్చే విషయాన్ని ఆలోచించకుండా ఈ సమస్య



పరిష్కారమైనదని చెప్పటం సరైనదికాదు. వారు ఏనాడో కట్టుకొన్నారు కనుక ఆ గ్రామాలను గ్రామకంఠాలుగా వుంచాలని నేను కోరుతున్నాను.

ఆ భూములతోపాటు బంజారాయి పోరంబోకుల సమస్య వుంది. లావోని కమిటీ చేసిన సిఫార్సుల ప్రకారం భూములకు పట్టాలు ఇవ్వలేదు. హరిజనులైన సంజీవయ్యగారు ముఖ్యమంత్రులైనారు కనుక ఎక్కువగా హరిజనులు సాగుచేసుకొంటున్నారు కనుక వారికి పట్టాలు ఇప్పించే ప్రయత్నము చేయాలని కోరుతున్నాను.

ఈనాడు ప్రభుత్వం G. O. మీద G. O. జారీచేసి ఖాయిదాలు వసూలు చేయటం, బేదఖలు చేయటం అనేవి జరుగుతున్నవి. 7, 8 సంవత్సరాలనుండి ఎంత ఆందోళన చేసినా ఇప్పటివరకూ పట్టాలు ఇవ్వటం జరగలేదు. ఇకనైనా వెంటనే ఆ పని చేయాలని కోరుతున్నాను.

ఇక, రాజకీయ బాధితులకు భూములు ఇచ్చే సమస్య ఒకటి వుంది. రాజకీయ బాధితులైన కాంగ్రెసువారు భూములను కోరటము జరుగుతున్నదని వింటున్నాము. రంగారెడ్డిగారు దానికి ఇష్టపడకపోయినా కాబినెట్‌కు ఈ విషయం refer చేస్తామని, కాబినెట్ ఆలోచనలో వుందని వారు చెప్పారు. పేదవారిని భూమినుండి బేదఖలుచేసి ఆ భూములను ఆ బాధితులకు ఇవ్వటం ఆంధ్రలో చూస్తున్నాము. ఆనాడు దేశానికి స్వాతంత్ర్యం కావాలని పోరాడిన వారందరూ తమకు భూములు వస్తాయని, డబ్బు వస్తుందని ఆశతో ఆ పోరాటములో పాల్గొనలేదు. అన్నిటిని వదులుకొని దేశానికి స్వాతంత్ర్యం సంపాదించాలని పోరాడినవారెందరో ఉన్నారు. ఈనాడు ఈ భూముల సమస్య వచ్చినప్పుడు, దానిని కోరదగిన వారికో, పైరవీ చేసిన వారికో అవి దొరుకుతున్నాయి. కాని ఆనాడు పోరాటంలో చితికిన వారికి దొరకటంలేదు. తెలంగాణాలో బంజారాయి, పోరంబోకు భూములు తక్కువ ఉన్నాయి. జాగీరు గ్రామాలలో హాల్రాజువేసి పట్టాలు ఇవ్వటం జరిగింది. ఇక 100 కి 10 ఎకరాలు కూడ బంజరాయి పోరంబోకు భూములు లేవు. ఉన్నవాటిలో అక్కడ ఉన్న వారిని బేదఖలుచేయాలని orders pass చేయటంవల్ల అక్కడనుండి పేదప్రజానీకాన్ని పంపటం జరుగుతున్నది. ఇప్పుడే రాజకీయ బాధితులనే వారు పేదల వైపు చూడనపుడు ఆ భూములను స్వాధీనం చేసుకొనేటప్పుడు వారిని బేదఖలు చేయటానికి ఏమీ సంకోచించరు. అందుచేత ఆ బాధితులకు ఈ భూముల నివ్వాలనే సమస్యను వదలుకోవాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. రాజకీయ బాధితుల కుటుంబాలకు, వారి పిల్లలకు కొంత డబ్బు ఇవ్వాలని నిశ్చయించి పోయిన సంవత్సరం కొంత ఇవ్వటం జరిగింది. ఇచ్చిన డబ్బు కొద్ది మొత్తమే అయినప్పటికీ. అది క్రిందినుండి పైవరకూ, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్,

పిదప తాలూకా కాంగ్రెస్ ప్రెసిడెంట్, తరువాత జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంటు సంతకాలు చేస్తేనే ఆ డబ్బు దొరుకుతుంది. వారివద్దకు సంతకాలకు వెళ్లినపుడు "నీవు కాంగ్రెసు సభ్యుడవేనా, నీదగ్గర కార్డు ఉన్నదా? ఎన్ని సంవత్సరాల నుండి కాంగ్రెసులో వుంటున్నావు?" అని అడుగుతున్నారు. ఆనాడు దేశానికి స్వాతంత్ర్యం కావాలని ప్రజలు పోరాడారు. వారి కోర్కెలు తీరనప్పుడు వారు ఈనాడు ఆ పార్టీలో ఉండకపోవచ్చు. ప్రజలయొక్క సమస్యను పరిష్కారము చేయనపుడు వారు తమ ఇష్టమైన పార్టీలోనికి మారలేదు, ఆనాడు చేసిన పోరాటానికి ఈనాడు సహాయం కోరిన సందర్భంలో "నీవు కాంగ్రెసు సభ్యుడవేనా? కాంగ్రెసు సభ్యుడవైతేనే డబ్బు ఇస్తాము. కాంగ్రెసు ప్రెసిడెంట్లు అంతా సంతకాలు పెడితేనే డబ్బుఇస్తాము." అని చెప్పడం సబబు కాదు. ఆ పోరాటంలో పాల్గొని చితికిపోయినవారందరకూ డబ్బు దొరికేట్లుగా చూడాలని నేను కోరుతున్నాను.

దుబారాసమస్య ఒకటివుంది. మంత్రుల పర్యటన విషయంకూడా వుంది. మంత్రులు ఎసెంబ్లీ జరిగేకాలంలో పర్యటనలు చేయవద్దని చెప్పటం జరిగింది. వారి పర్యటనలకేగాక వారి ఇండ్లకుకూడ ఎక్కువడబ్బు ఖర్చుపెట్టడం జరుగుతున్నది. ప్రశ్నల సందర్భంలో సగటున నెలకు 1100 రు. ఇండ్లరిపేరుకు ఖర్చు చేస్తున్నట్లు తెలియవచ్చింది. అద్దెఇండ్లలో కొందరు మంత్రులు వుంటున్నారు. అద్దెఇంటిలో వుంటున్నప్పుడు ఆ ఇంటి రిపేరుఖర్చును ఇంటికామందు పెట్టవలసి వుంటుంది. ఇంటిని బాగుచేయించినా, రంగువేయించినా ఆ ఖర్చు ఇంటికామందే పెట్టుకోవాలి. గవర్నమెంటు ఇంటి రిపేరుఖర్చులను భరిస్తున్నది. అదేగాక maintenance ఖర్చు, ఫర్నిచర్ ఖర్చు ఇవికూడ భరిస్తున్నది. ఈ రకంగా దుబారాచేయటం సరైనపద్ధతి కాదు. ఆ ఇండ్లరిపేరు ఖర్చును ఇంటికామందును భరించమంటే ఆ మిగిలేసొమ్ము స్వల్పమొత్తమైనప్పటికీ ప్రజలకు ఏదోరూపంలో వినియోగించవచ్చు.

Shops and Establishment Act అనేది ఆంధ్రకు, తెలంగాణాకు వేరువేరుగా వున్నది. వాటిని సవరించి రెండుప్రాంతాలకూ ఒకే Act చేయటం చాలా అవసరం. నల్గొండజిల్లాలో సూర్యాపేట, భువనగిరి మొదలైన వ్యాపారకేంద్రములు వున్నాయి. ఈ ప్రాంతాలలో ఈ Act ను అమలుజరపటం లేదు. డిపార్టుమెంటులో రెండుప్రాంతాలకు కలిపి చేయబోతున్న యాక్టు డిపార్టుమెంటులో వుందని వింటున్నాము. దానిని వెంటనే ఎసెంబ్లీముందుకు తెచ్చి అన్నిజిల్లాలలో అమలుజరిపే ప్రయత్నం చేయాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.



శ్రీ జి. గోపాలరెడ్డి (జనగాం - జనరల్) : అధ్యక్షా! నాల్గురోజుల నుండి జరుగుతున్న చర్చలో అనేక విషయాలు వచ్చాయి. అటు కాంగ్రెసువారి నుండి, ఇటు అపోజిషన్‌వారి నుండి కూడ కరప్షన్ పైననే విమర్శలు రావటం జరిగింది. కాని దానికి చెప్పిన నివారణ మార్గాలు మాత్రం తృప్తికరంగా లేవు. ఈ కరప్షన్‌కు లోబడిన వ్యక్తికి, ఆ తప్పుచేసిన వ్యక్తికి ఆ పార్టీవారి నుండి, ఆ గ్రూపువారి నుండి రక్షణదొరకటం అనేది ప్రతిచోట, ప్రతి డిపార్టుమెంటులోనూ స్పష్టంగా కన్పిస్తున్నదనేది నగ్నసత్యం. దీనిని పోగొట్టటానికి కేవలం మాటలు చెప్పినందువల్ల ప్రయోజనంలేదు. ఈ విధానంలో మార్పు రానంతవరకూ ఈ కరప్షన్ పోదని మనవిచేస్తున్నాను.

ఈనాడు ప్రభుత్వ Departments లో ఎక్కువ దానికన్నా red tapism ఎక్కువగా కనబడుతున్నది. Files ఎన్నిరోజులకైనా పైకి రావు. Dispose of కావు. దీనికి తోడించి లంచగొండితనము కూడ ఎక్కువ అయిపోయినదని ఒకరు ఇద్దరు మిత్రులు చెప్పారు. నా ఉద్దేశ్యములో ఈ రెండింటికి ఒకదానికొకటి సంబంధములేదనుకుంటాను. ప్రభుత్వము యొక్క యంత్రాంగములో ఇదివరకు ఉన్న పద్ధతులలో మార్పులు తీసుకునిరాకపోయినందు వల్ల ఇలాంటి వాటికి అవకాశము ఏర్పడుతున్నది. ప్రభుత్వము ఇప్పటికైనా ఆలోచించి, వెంటనే తగిన మార్పులు తెస్తే ఈ red-tapism అనేది, లంచగొండితనము అనేది కనబడకుండా పోగలవు. వీటిని రూపుమాపటానికి గట్టి ప్రయత్నము చేయాలి. లేకపోతే ఇవి ఇట్లాగే ఉండి, యింకా పెచ్చుపెరిగిపోతాయి. Social Welfare Department ను గురించి ఒక్క విషయము నా నియోజక వర్గములోనిది చెప్పదలచుకున్నాను. అక్కడ మూడుచోట్లలో హరిజన కాలనీస్ కట్టారు.

*(Mr. Speaker in the Chair)*

ఈ కాలనీసు అశ్వారావుపల్లి, జనగాం, రఘునాథపల్లి, ఈ మూడు చోట్లలో కట్టారు. అశ్వారావుపల్లిలో కట్టిన కాలనీకి సుమారు 75 వేలు ఖర్చు చేశారు. మూడింటికి చేరి దరిదాపు రెండు లక్షలు ఖర్చుచేశారు. ఈ కాలనీసు గవర్నరు, తదితర ప్రభుత్వాధికార్లు కూడ వచ్చి చూచివెళ్లారు. ఇంత ఖర్చు చేశారన్నమాటే. కాని, అక్కడ తెల్లని గోడలు తప్ప మరేమి కన్పించవు. అందులో ఉండటానికి కూడ వీలుకాని పరిస్థితి ఏర్పడినది. ముందు అశ్వారావుపల్లి కాలనీ సంగతి చెబుతున్నాను. ఈ కాలనీని మన ముఖ్యమంత్రి సంజీవయ్యగారు కూడ వచ్చి చూచారు. వాటికి 75 వేలు ఖర్చుచేశామని చెబుతున్నప్పటికీ, వాటిని చూస్తే నిజముగ ఎంత ఖర్చుచేసిఉంటారో ముఖ్యమంత్రిగారే అర్థముచేసుకోగలిగారనుకుంటాను. అశ్వారావుపల్లి కాలనీ వివరముగ వివరించ

మత్స్యపరిశ్రమలో ఎంతవరకు అభివృద్ధి చెందామనే విషయం కొంచెం ఆలోచనీయమై యున్నది.

Inland fishing విషయంలో అభివృద్ధికరంగానే ఉన్నామని చెప్పకోక తప్పదు. క్రిందటి సంవత్సరమే 2 కోట్ల విత్తనములను అన్ని చెరువులలోను వేయగలిగినాము. ఆంధ్రరాష్ట్రానికి కోస్తాప్రాంతం ఎక్కువగానే ఉన్నది. కోస్తా ప్రాంతంయొక్క విస్తీర్ణం 700 మైళ్ళు. అయినప్పటికీ deep sea fishing అభివృద్ధి చేయలేకపోయామనేమాట వాస్తవమే. చాలసంవత్సరాల నుంచి అగ్రికల్చరల్ డైరెక్టరుగారు expert కాకపోవడమే దానికి కారణము అనుకొంటాను. Expert అయిన డైరక్టరును వేసుకోలేక పోయాము. కాని, ప్రభుత్వం బాగుగా ఆలోచించి గతసంవత్సరమే డిసెంబరు 8 వ తేదీన expertను డైరెక్టరుగా నియమించుకోవడం జరిగింది. అందువల్ల ఇకనుంచి deep sea fishing విషయంలో అభివృద్ధికరమైన పనులు సాగించడానికి అవకాశం ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. ఇప్పుడు దీనివల్ల వచ్చే ఆదాయం తక్కువగానే ఉన్నట్లు కనుపిస్తున్నది. ఈ శాఖ చాల develop కావలసి యున్నది. మత్స్య పరిశ్రమలో ఉండేవారందరికి వలలు, బోట్లు ఉచితముగా ఇవ్వడానికి 32 లక్షల రూపాయల ఖర్చువరకు సూచించబడివున్నది. ఆదాయంమాత్రం 7 లక్షలే కనుపిస్తోంది. Capital investment ను మినహాయిస్తే సిబ్బంది ఖర్చు రవాణా ఖర్చులకు 9 లక్షల రూపాయిల ఖర్చు అవుతుంది. లోటు రెండు లక్షలు ఉన్నది, పల్లెవారలిదరికి సౌకర్యాలు కలుగజేయుటలో ముందుగా వివిధ ప్రాంతాలనుంచి రోడ్లు వేయవలసి యున్నది. ఇందుకుగాను, దాదాపు కోటి రూపాయలవరకు ఇవ్వాలని భారతప్రభుత్వంవారు యిదివరకే అనుకొన్నారు. ఏఏ ప్రాంతాలలో ఏవిధంగా రోడ్లు వేయాలనే విషయమై సూచనలిచ్చే స్థితిలో మన ఆఫీసరులు లేనందు చేతనూ, మత్స్యశాఖ, అగ్రికల్చర్ అటవీశాఖలతో మిళితమై యుండి ఆ శాఖవారు animal husbandry మీదనే మొగ్గుచూపుతూ, మత్స్యశాఖను సరిగా చూడకపోవుటచేతను ఆలస్యం జరిగింది. ఇప్పుడు యీ శాఖకు ప్రత్యేకంగా ఒక డైరక్టరుగారు ఏర్పాటైనారు. కాబట్టి కార్యక్రమం త్వరత్వరగా సాగుతుంది. శ్రీకాకుళం మొదలు నెల్లూరు జిల్లావరకూ వుండే సముద్రప్రాంతాలలో వుండే పల్లీయు లందరికి రవాణా సౌకర్యాలు కలిగించడానికి అభివృద్ధికరమైన ఏర్పాట్లు చేయుటకు ప్రయత్నాలు జరుగుతాయని మీద్వారా సభ్యులకు హామీ ఇవ్వగలుగుతున్నానని మనవి చేస్తున్నాను.

మత్స్య పరిశ్రమపై ఆధారపడి జీవించేవారందరికి sea fishing అలవాటు చేయడానికి కాకినాడలో ఇదివరకే ఒక కేంద్రం ఏర్పాటు చేశారు.



శ్రీమతి ఎ. కమలాదేవి (ఆలేరు): అధ్యక్షా, House లో quorum లేనట్లుగా కనబడుతున్నది.

మిస్టర్ స్పీకర్: ఉన్నదేమో; ఇప్పుడు చూడనక్కరలేదు.

శ్రీ ఎం. నర్సింగరాజు: 1954 వ సంవత్సరంనుంచీ ప్రయత్నం చేయగా చేయగా ఇప్పటికి 40 మంది trainees వచ్చారు.

ఇంకా 20 మందిని తర్ఫీదు చేస్తున్నాము. వీరందరికి మంచి బోట్లు, మెషినరీ కూడ ఇవ్వడం జరుగుతోంది. పట్టిన చేపలను అమ్మడానికి మార్గం ఉండాలి. చేపలు నిలవవుండే సరుకు కాదు కాబట్టి అవి పాడైపోకుండా జాగ్రత్తగా store చేయవలసియున్నది. విశాఖపట్టణంలో ఒక cold storage ని నిర్మాణం చేస్తున్నారు. 1954 వ సంవత్సరంనుంచీ మెషీనరీ వస్తున్నప్పటికీ కూడ cold storage ఏ ప్రాంతంలో నిర్మించాలో తెలియకపోవడంవల్ల ఇంతవరకు ఆ పని కాలేదు. నిరుటినుంచీ ఆ పని జరుగుతోంది. త్వరలో పూర్తి అవుతుంది. ఈ plant ను instal చేసిన తరువాత పచ్చిచేప చాలకాలం నిలవ వుండేందుకు వీలుగా చేయవలసియున్నది. మత్స్యపరిశ్రమవల్ల జీవించేవారికి ప్రభుత్వం తగు సౌకర్యాలు చేస్తున్నది. రవాణా విషయంలో అడ్డంకులుండడం చేతను, పట్టిన చేపలకు సరైన ఖరీదు రాకపోవడంచేతను వారు కష్టదశలో ఉన్నారనే సంగతి మనందరికీ తెలిసినదే. ముందుగా రవాణా సౌకర్యాలు కలిగించాలి. నిరుటి సంవత్సరమే ప్రభుత్వం 2 motor vans ను ఏర్పాటు చేసింది. ఈ సంవత్సరం చేపలను మంచుతో కప్పి రవాణా చేయడానికి మరొక 8 vans ఇవ్వడానికి సంకల్పించబడిందని నేను మనవిచేస్తున్నాను. మత్స్యములను సక్రమంగా ఎండబెట్టి ఎగుమతిచేయడానికి సౌకర్యాలు చేసి, ప్రభుత్వం ద్వారానే వాటిని ఖరీదు చేయించగలిగినట్లయితే వారిని మధ్య దళారీలవల్ల కలిగే బాధలనుంచి తప్పించడానికి అవకాశం ఉంటుందనుకొంటు న్నాను. ఈ విషయమై మత్స్య పరిశ్రమయే జీవనంగాగలవారితో సంప్రదించి తగు ఏర్పాట్లుచేయడానికి ప్రభుత్వం పూనుకొంటుంది. ఈ డిపార్టుమెంటు నభివృద్ధిచేయడానికి ఇప్పుడు ప్రభుత్వం కోరిన 86 లక్షల రూపాయలను గౌరవ సభ సభ్యులు ఆమోదించవలసిదిగా కోరుతున్నాను.

నాగార్జునసాగర్ రిజర్వాయర్ వద్ద 100 చదరపు మైళ్ళు విస్తీర్ణంకలిగిన ఒక జలాశయం నిర్మాణమవుతున్నది. అదికూడ మనం తీసుకుంటే సంవత్సరానికి ఒక లక్షరూపాయలకు పైగా ఆదాయం వస్తుందని అంచనా వేయబడింది. ఈ సంవత్సరంలో దానిని అభివృద్ధి చేయడానికి అవకాశం ఉన్నది. జలాశయాలలో ఉండే చేపలవల్ల సక్రమంగా ఆదాయాన్ని సంపాదించడానికి ప్రయత్నం చేయబడుతోంది. నిన్నను, మొన్నను నేను డైరక్టరుగారితో

హెల్తు ఆఫీసరు వినడు. హెల్తు ఆఫీసరు చెప్పింది ఎడ్యుకేషన్ ఆఫీసరు వినడు, కమీషనరు చెప్పింది ఇంజనీరు వినడు. ఒకరితో ఒకరికి పడదు. ఎవరిమీద ఎవరు అజమాయిషీ చేయాలి? అనే తగాదాలతో ప్రజాభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడుతున్నాయని చెప్పకతప్పదు. చైర్మనుల గోడు వినేవారులేరు. ప్రభుత్వం యొక్క interference ఉంది. మంత్రులక్కు దాసోహంఅనే చైర్మనులుంటే చెప్పి చేయించుకోడం జరుగుతున్నది. నేను ఒక పురపాలక సంఘమునుండి వచ్చిన వాడను కనుక నాకు స్వయముగా అనుభవం ఉంది. బ్లాకు డెవలప్‌మెంటు కార్యక్రమాలలో ప్రభుత్వం యిచ్చిన స్వల్పవ్యవధిలోనే, బాల్యావస్థలోనే ప్రభుత్వం interfere కావడం జరుగుతున్నది. దీనికి మంత్రిగారు సమాధానం చెప్పవలసినదిగా కోరుతున్నాను. విశాఖపట్టణంజిల్లా గురించి ప్లానింగు కమీషను వారి note ఉంది. సమర్థుడైన శ్రీ బి. కె. నాయుడు, కలెక్టరుగారి note కూడ ఉంది. ఒక బ్లాకు హెడ్ క్వార్టర్సు ఉన్నచోట తాలూకా హాస్పిటల్ ఉండా లని ప్రభుత్వం యిచ్చిన జి.వో. ఉండగా దానికి విరుద్ధముగా పరిషత్తు అధ్యక్షులు influence చేసే ప్రయత్నం చేయడం జరిగింది. బ్లాకు area లో ఉన్న ప్రజలలో 90% బ్లాకు హెడ్ క్వార్టర్సులో హాస్పిటల్ ఉండాలని వోటుచేశారు. కాబట్టి బ్లాకు హెడ్ క్వార్టర్సులో ఉండాలని నిర్ణయం చేయడం జరిగింది. ఒక మంత్రి గారు కోడూరుగ్రామంలో ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవం చేసిన తరువాత అంతా కాంగ్రెసువారే ఐనా group politics ను బట్టి, ఆగ్రామంలో కొంత ఖర్చుపెట్టి అభివృద్ధి జరిగిన తరువాత ఇంకొక గ్రామానికి మార్చాలని హిందూస్తాన్, పాకిస్తాన్ వాదం అక్కడా తీసుకువచ్చారు. దాంట్లో జిల్లా పరిషత్తు ప్రెసిడెంటుగారి interference ఉంది. స్థానికంగా ఇచ్చిన అధికారాలలో కూడా top level నుంచి interfere కావడం జరుగుతున్నది. దానివల్ల administration దెబ్బతిని అభివృద్ధి అరికట్టబడుతుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మంత్రిగారు సమాధానం యివ్వాలని కోరుతున్నాను. మంత్రిగారి notice లోకి ఈ కేసులు వచ్చిఉంటాయని నాకు తెలుసును. వారు ఫలానా గ్రామానికి ఇవ్వండని చెబితే నేను అడగను. గ్రూపులకు సంబంధంలేదు. Administration దృక్పథంతో చూస్తే సమర్థులైన administrators రిపోర్టు వ్రాసిపెట్టిన తరువాత ఇంక్వయిరీ చేసినతరువాత కూడా మరీ అదేపనిగా మంత్రులను influlence చేసుకోవడం చాల అక్రమమైన విషయం. ప్రభుత్వం ఒక నిర్ణయా నికి రావాలి. చీటికిమాటికి administration లో interfere కాకూడదు. అందుచేత మంత్రులందరూ ఏకమనస్తత్వం కలిగివుండాలని మనవిచేస్తున్నాను.

పంచాయతీలకు వచ్చే ఆదాయం గురించి ఆలోచించేటప్పుడు ప్రొహిబిషను గురించి ఆలోచించాలి. ప్రొహిబిషను పోలీసువారికి అప్పచెప్పిన వ్యవహారం,



ఈత, తాటిచెట్లు, నీరా వ్యవహారం ఉంది. నీరాషాపులను పెట్టుకోమనండి, గవర్నమెంటు యిచ్చిన వాగ్దానాలు వమ్ముచేసినది. రామమూర్తి కమిటీ రిపోర్టు బుట్టదాఖలు అయినది. గౌరవసభ్యులు వెంకటయ్యగారి స్కీము ఎక్కడ ఉందో తెలియదు. అందుచేత ఈ సమస్యను solve చేయలేకపోయిందని గవర్న మెంటు ఒప్పుకొని prestige question లేకుండా ఏ భావంలో అయితేనేం కల్లు అనుకోనీయండి, నీరా అనుకోనీయండి, షాపులు పెట్టుకోనీయండి. ఇప్పుడు పెట్టిన నీరా సొసైటీలలో ఖచ్చితముగా కల్లు అమ్ముతున్నారు. నా నియోజక వర్గములో రెండు నీరా సొసైటీలను organize చేశాను. నేను గీత సత్యాగ్రహిని. ఇవ్వాళ చూస్తే నీరాషాపులలో కల్లే అమ్ముతున్నారు అనేది సత్యం. సత్యం చెప్పవలెనని గాంధీ చెప్పిన ప్రబోధానికి అసత్యం చెప్పడం అలవాటు పడకూడదు. తప్పు చేసినప్పుడు మరీ మరీ తప్పైనని ఒప్పుకోవడంలో గొప్పతనం ఉందని మనవిచేస్తున్నాను. హృదయపరివర్తనచేసుకుని తాటిచెట్లు ఈతచెట్ల ప్రయోజనాన్ని పంచాయతీలకు ఇస్తే ఆ ఆదాయమును వారు వేలం పెట్టుకుంటారు. అటు తిరిగి గీత కార్మికులకు పని కలుగుతుంది. అది పునరా లోచన చేయవలసినదనీ పంచాయతీలకు ఆర్థికస్తోమత కలిగించవలసిందని కోరుతున్నాను. పురపాలక సంఘాల విషయంలో మంత్రిగారు దీర్ఘంగా ఆలోచించాలి. వారు సమాధానం చెప్పవచ్చు. ఇప్పుడు చాల ప్రాథమికదశలో ఉన్నాం. చాల experiment చేయవలసి ఉంటుంది అని Experimental stage లోనే పంచాయతీ, బ్లాకు level తో పాటు పురపాలక సంఘాలు కూడా వీలైతే చట్టం సవరణచేస్తాం అంటున్నారు కాబట్టి దశలవారీగా ఇందులో ఒక unit గా Act వర్తింపే వీలు పరిశీలించాలి. Too many departments ఉండ కుండా ఒకే control లో ఉంచి administration లో officers ను ఎక్కువ పెట్టే పద్ధతులను ఎక్కువచేసి దానిని సరియైన పద్ధతులలో నడుపడానికి ఒకే మంత్రిగారు అజమాయిషీచేయడానికి వీలుంటుంది. అందుచేత మంత్రిగారు తీవ్రంగా ఆలోచించి వీలున్నంతవరకు ఆర్థికస్తోమతను ఎక్కువచేయవలసినదిగా కోరుతున్నాను ఎన్నికల పద్ధతి ఈ విధంగా ఉంచకుండా సాధ్యమైనంతవరకు మార్చాలి. ప్రజలలో చలనం కలిగించారు. చేసినదానికి సంతృప్తి వెల్లడి చేస్తున్నాను. చాలా లోపాలున్నాయి. వాటిని సవరించుకుంటూ నిజమైన వికేంద్రీకరణ మార్గంలో శాసనసభ్యులను ఏ స్థానంలో ఉంచాలో ఆ స్థానంలోనే ఉంచి తదితరులకు secret ballot పద్ధతిలో ఎన్నికలు జరిపించి శాసనసభ్యులకు స్థానంలేని స్థానిక సంస్థలుగా మార్చాలనీ, అదనంగా డబ్బు యిచ్చి, అధికారాలు యివ్వమని కోరుతున్నాను. జైహింద్!

*శ్రీమతి ఎ. కమలాదేవి (ఆలేరు): అధ్యక్షా, ఇప్పుడు ప్లానింగుమీద, పంచాయతీ కమిటీల మీద చర్చ జరుగుతున్నది. స్థానిక సంస్థల విషయం.

తీసుకుంటే పాత పంచాయతీ కమిటీ ఎన్నికల విషయం వచ్చింది. పాత పంచాయతీ కమిటీలకు ఇంతవరకు ఎన్నికలు జరగలేదు. దాదాపు సంవత్సరంనుంచి కొత్త పంచాయతీ ఎన్నికలు జరిగే సందర్భంలో పాత పంచాయతీ ఎన్నికలు ఒకటి రెండు నెలలలో జరుపుతామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. పాత పంచాయతీ ఎన్నికలు జరుపలేదు. పాత పంచాయతీ అధ్యక్షుల వోటుద్వారానే సమితులు, జిల్లా పరిషత్తుల ఏర్పాటు జరిగింది. వాటి Act కొరకని చెప్పి రెండు మూడు సంవత్సరాలు జరపడం జరిగింది. అది సరియైనది కాదు. ఏ Act ప్రకారం అయితే కొత్త పంచాయతీ ఎన్నికలు జరిగినవో అదే విధముగా 5 సంవత్సరాలు పైబడిన పాత పంచాయతీలకు వెంటనే ఎన్నికలు జరపడానికి ఆలోచించాలి. Act ఇప్పుడే వచ్చే అవకాశం కూడా లేదు. ఈ సెషనులో రాదు. అది వచ్చేవరకు పాత పంచాయతీ ఎన్నికలను ఆపకూడదు. వెంటనే ఏర్పాటు చేయాలి. కొత్త పంచాయతీ కమిటీ ఎన్నికల సందర్భములో grouping చేసేటప్పుడు 5-6 మైళ్ళ దూరంలో ఉన్న గ్రామాలను కలపడం, తమకు అనుకూలంగా వస్తాయా రావా అనే దృష్టితోనే చేసిన ఉదాహరణలు చూపించగలను. Grouping చేసేటప్పుడు ఆ గ్రామ ప్రజలు ఏ పంచాయితీలో చేరాలని కోరుతారో ఆవిధముగా కోరడానికి అవకాశం ఇవ్వాలని చెప్పడం జరిగింది. అప్పుడు ఆ విధముగా ఒప్పుకోలేదు. తరువాత ఎన్నికలు జరిగాయనుకోండి. ఎన్నికలు జరిగిన తరువాత కొన్ని గ్రామాలలో ఏమి చేశారు? వారికి ఆ గ్రామాలలో మెజారిటీ రాదని అనుకుంటే 90% voting అయిన తరువాత పోలింగు ఆపడం జరిగింది. ఆ ఎన్నికలు ఇంతవరకూ జరగలేదు. 4-5 మాసాలు జరిగినప్పటికీ అవి జరగలేదు. అట్టి ఉదాహరణ ఏపూరు ఉంది. 12 గంటలవరకు పోలింగు జరిగింది. తరువాత అకస్మాత్తుగా పోలింగు ఆపడం జరిగింది. ఎందుకు ఆపారో తెలియదు. తిరిగి ఫలానా తారీఖున పోలింగు జరుగుతుందని ప్రకటించడం జరిగింది. పోలింగు జరుగుతుందని అందరూ కూర్చోవడం మంత్రిగారి దగ్గరనుండి stay రావడం జరిగింది. ఈవిధంగా ఎన్నికలు జరిగే అవకాశం లేదని క్రిందినుంచి, పోలీసువైపునుంచి రాలేదు. ఎవరో వచ్చి చెబితే, తాము అనుకున్న వ్యక్తి గెలవడని తోచినంతమాత్రాన ఎన్నికలు ఆపడం అనేది సరియైనది కాదు. కోర్టులో కేసు ఉన్నదనే కారణం చూపిస్తూ పంచాయతీబోర్డు ఎన్నికలు జరుపలేదు. సమితికి తమ యిష్టంవచ్చిన వారిని nomination చేసుకుని పరిషత్తుకుకూడా అదే విధముగా చేశారు. ప్రతి చిన్న గ్రామంలో ఎన్నికలు పెట్టినప్పుడు ఏదో జరుగుతుందని కారణాలు చూపించి ఆపడం సబబుకాదు. అట్లా ఆపిన ఎన్నికలను వెంటనే జరిపించాలి. ఎన్నికలు జరిగి 5-6 మాసములైనది. పంచాయతీ కమిటీ సభ్యులు కట్టిన డిపాజిట్లు ఇంతవరకు ఇవ్వలేదని వింటున్నాం. వెంటనే ఆ డిపాజిట్లు ఇప్పించాలి.



ఎన్నికల తరువాత ఆరుమాసములు జరిగినతరువాత ఎవరైనా డిపాజిట్లు కోరరో వారికి యివ్వే అవకాశం లేదు. పంచాయతీబోర్డుకి ట్రాన్స్ఫరు చేయబడుతుందని Act లో ఉంది. సభ్యులు అడిగిన సందర్భములో వెంటనే ఇప్పించాలి. ప్రభుత్వము చేతులలోకి వచ్చిన డబ్బు తిరిగిరాదనే అభిప్రాయము ప్రజలలో కలుగకూడదు. ఆవిధముగా కలిగితే ప్రజలదగ్గరకు డబ్బుకోసం వెళ్ళినప్పుడు మరల ప్రభుత్వం ఇస్తుందో లేదో అనే అనుమానం పడకుండా వెంటనే ఇవ్వాలి. ఈ విధముగా ఆలస్యం చేయడం సరియైనది కాదు. ఒక్కొక్కరికి ఇవ్వవలసినది ఇరవై రూపాయలే అయినప్పటికీ పంచాయతీ కమిటీ ఎన్నికలసందర్భములో అందరూ డబ్బు పెట్టుకోగలిగినవారే నిలబడ్డారని కాదు. అప్పుచేసి కట్టి ఉన్నారు. తరువాత ఇద్దాము అనే ఉద్దేశంతో. ఇక పంచాయతీ కమిటీలకు ఏమి అధికారాలువున్నాయో ఆలోచించాలి. అధ్యక్షులకు అనుభవం లేకపోవచ్చు. ఎన్నికలు జరిగిన తక్షణమే సక్రమంగా పనిచేసే శక్తి లేదు. Training Centres పెట్టారు. అవి తాత్కాలిక training centres కాకుండా permanent training centres గా ఉండాలి. ఎప్పటికప్పుడు సలహాలు ఇవ్వడం, కష్టసుఖాలను తీర్చడం, training జరుగుతూఉండడం జరగాలి. తెలంగాణా పంచాయతీ కమిటీలకు ఆదాయం వచ్చే sources లేవు. పాత పంచాయతీ కమిటీలకు ప్రభుత్వం ఇచ్చేది తక్కువ. 1% లేక 2% ఇవ్వడం జరుగుతున్నది. 15% ఇవ్వవలెనని పాత పంచాయతీ చట్టంలో ఉన్నప్పటికీ ఆ విధముగా చేయుటలేదు. ప్రభుత్వము యొక్క రివిన్యూనుంచి కనీసం 15% అయినా వెంటనే పంచాయతీ కమిటీలకు ఇవ్వాలి. ఆ విధముగా ఇస్తే పనులు చేయగలుగుతారు. గ్రామాలలో ఏ పనులు కావలసినా ప్రజలనుండి contribution కోరడము జరుగుతున్నది. పంచాయతీ కమిటీ పన్నులు వేస్తే ప్రజలు భరించలేరు. ఇంటి పన్నులను భరించడమే ప్రజలకు కష్టముగా ఉంది. తెలంగాణా ప్రాంతము వెనుకబడిన ప్రాంతము. ప్రజలు చాల బీదవారు. కాబట్టి పంచాయతీకి వచ్చే ఆదాయం ప్రభుత్వంవారు ఇచ్చే వాటా వెంటనే ఇవ్వాలి. వారికి సరియైన వాటా ఇవ్వాలని నా ఉద్దేశము. బంచరాయి పోరంబోకు మీద అధికారం పంచాయతీ కమిటీలకు ఉండాలి. బంచరాయి పోరంబోకు భూములను దున్నేందుకు గాని, అందులో ఇళ్లు కట్టుకునే అవకాశం పంచాయతీ కమిటీలకు ఉండేట్లు వెంటనే వారికి అధికారం అప్పచెప్పాలి. గ్రామాలలో ఫలవృక్షములు మామిడి, చింత, సీతాఫలము మొదలగు వాటిని పబ్లిక్ వర్క్సువారు తాలూకా సెంటరుకు తెచ్చి హర్రాజు పెట్టడం జరుగుతున్నది. తమ పేరుకు కొద్ది డబ్బుతో హర్రాజు ఖతంచేస్తున్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదా తగ్గుతుంది. దానిని పంచాయతీ కమిటీలకు అప్పచెబితే వారు చెట్లను కాపాడి వేలంపెట్టి పంచాయతీ కమిటీ ఉపయోగమునకు గ్రామాభివృద్ధికి ఉపయోగించడానికి అవకాశం

ఉంటుంది. ఫలవృక్షములు నాశనం కాకుండా పంచాయతీలు కాపాడుతవి. అందుచేత వాటిని పంచాయతీ కమిటీలకు అప్పచెప్పాలి.

అదేవిధముగ కల్లు, సారాయి దుకాణాలు ఉన్నవి, వాటిద్వారా వచ్చే డబ్బు ఎన్నోవిధములుగా ప్రభుత్వము తీసుకుంటున్నది. పంచాయతీ ఆక్టులో 55(6) సెక్షను ప్రకారము పంచాయతీ కమిటీలమంచే లైసెన్సులు పొందాలని ఉన్నది. ఇప్పుడు పంచాయతీబోర్డులు ఏర్పడినవి. ఇప్పుడు ఈ సెక్షను పంచాయతీ బోర్డులకు వర్తిస్తుందో లేదో మంత్రిగారు చెప్పవలసియున్నది. అయితే పంచాయతీ కమిటీలకు ఈవిధముగ వచ్చే ఆదాయము మరొకవిధముగ రాదు. అందువల్ల ఈ ఆబ్కారీ దుకాణాలు ఎక్కడెక్కడ అయితే పెట్టుకుంటున్నారో, వాళ్లకు లైసెన్సులు పంచాయతీ కమిటీలే ఇవ్వాలని ఉన్నది. ప్రభుత్వము ఇచ్చే ఫర్మానాలు ఏవైతే ఉన్నవో వాటికి అయ్యే ఖర్చు, ప్రభుత్వము ఖర్చు తగ్గించుకొని పంచాయతీలకు యిస్తే, వారికి కొంత ఆదాయము రావటానికి అవకాశము ఉన్నది. ఆ డబ్బుతో వారు కొన్నిపనులు సక్రమముగా చేయించటానికి సాధ్యమవుతుంది గనుక, దీన్ని గురించి ప్రభుత్వము ఆలోచించాల్సి ఉంటుంది. ఈ 55(6) సెక్షను దేనికి వర్తిస్తుందో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇటీవల వరకు పాతపంచాయతీ కమిటీలు ఉన్నవి. ఆ కమిటీలక్రింద పనిచేయటానికి District Board staff కొంతమంది పనిచేస్తున్నారు. ఊడ్చేవాళ్ళు, చప్రాసీలు ఆఫీసులో పనిచేసే clerks ఉన్నారు. వీరికి జీతాలుకూడ జిల్లాబోర్డువారే యిస్తున్నారు. కొత్త పంచాయతీబోర్డులు ఏర్పడిన తరువాత, జిల్లాబోర్డు వారు పంచాయతీబోర్డులకు ఈ staff కోసము యివ్వవలసిన సొమ్మును transfer చేయలేదు. కాని వారి జీతాలు కొత్తపంచాయతీ బోర్డువారే భరించవలసియున్నది. ఆ విధముగ ఉంటే, పంచాయతీ బోర్డులలో జిల్లాబోర్డు వారు allot చేసిన staff జీతాలు 80 రూపాయల వారు, 40 రూపాయల వారు కూడా ఉన్నారు. పంచాయతీ బోర్డువారు ఇవ్వవలెనంటే, 40 రూపాయలు draw చేసేవారికి 80 రూపాయలు యివ్వవలెనంటే, వాళ్లు నష్టపడతారు. అది వారు ఒప్పరు. అందువల్ల ఈ staff జిల్లా పరిషత్తుయొక్క staff గా treat చేసి వారిని మరొకచోటుకు transfer చేయడము మంచిది. ఆ విధముగ చేయకపోతే, వారందరికీ అంత హెచ్చు జీతాలు యివ్వాలంటే పంచాయతీ బోర్డులు భరించలేవు. పంచాయతీ బోర్డులకు అంతటి హెచ్చు జీతాలు భరించటానికి డబ్బు చాలదు. అందువల్ల వారిని District cadre కు మార్చి, వారిని transfer చేయడము అయినా చేయాలి లేకపోతే డబ్బు అయినా ఇవ్వాలి. ఈ రెండింటిలో ఏదైనా చేయండి. ఉదాహరణకు ఆలేరు విషయము చెబుతున్నాను. వారికి కూడా ఇలాంటి సమస్యలే వచ్చింది. వారు దానిని గురించి వ్రాస్తే యింతవరకు సమాధానము రాలేదు. కనీసము



ఆ staff ను transfer అయినా చేస్తే, వారు సక్రమంగా పనులు చేసికోగలుగుతారు. మంత్రిగారు ఈ విషయమును గురించి ఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

పూర్వము పంచాయితీ కమిటీలు అని ఉండేవి. ఆ కమిటీలలో పని చేసేవారు అనుభవము లేనివారు కూడా ఉన్నారు. ఈ కమిటీలు దరిదాపు 5, 6 సంవత్సరములుగా పనిచేస్తున్నవి ఉన్నవి. కొత్తగా వచ్చిన పంచాయతీ ప్రెసిడెంట్లలో కొందరు చేరి కొన్ని పంచాయతీ కమిటీ Chairmen మీద No-confidence motion తీసుకొనిరావడము జరిగింది. వారు ఏ ఏ పనులు చేశారో తెలియదు. ఉదాహరణకు మాదాపురం పంచాయతీకమిటీ ఉన్నది. ఆ కమిటీ చేర్మను Independent Member. అక్కడ ప్రెసిడెంట్లు అందరుచేరి ఆయనను పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగా చేశారు. ప్రభుత్వము ఆయనకుఇచ్చే Local-fund డబ్బే కానివ్వండి, లేక రహదారిఫండే కానివ్వండి లేక Licenses కు సంబంధించిన డబ్బే కానివ్వండి, ఆ డబ్బునంతా ఆయన కట్టకుండా, ప్రజలకు ఉపయోగించే పనులు చేయకుండా, దిగమ్రింగివేశాడు. దానిని గురించి ప్రభుత్వానికి మెమొరాండముకూడ ఇచ్చారు. Post office లో ఉన్న డబ్బునంతా తిన్నాడని రుజువుకూడ అయినది. ఆయనపైన ఈ విషయములో కేసు నడుస్తున్నది. బోర్డు మెంబర్లు అందరుచేరి ఆయనమీద No-confidence motion తీసుకొనివచ్చి రుజువుచేయాలని ప్రయత్నిస్తుంటే ఆ ప్రెసిడెంటు వెంటనే కాంగ్రెసు పార్టీలో చేరాడు. ఆ పార్టీలో చేరి కాంగ్రెసు బురఖా వెయ్యగానే ఆయనకు రక్షణ దొరికింది. ఆయనపైన కేసు ఎప్పుడో 1957 నుంచి జరుగుతున్నది. అది ఇప్పటికి 3 సంవత్సరములు కావస్తున్నప్పటికినీ, కేసును గురించి యింతవరకు విచారణలేదు సరిగదా, ఆయనను తొలగించలేదు. పంచాయితీ కమిటీ మీటింగులుకూడ జరపలేదు, అలాంటి ఆయనకు ప్రభుత్వము Local-Fund డబ్బు ఎట్లా యిచ్చిందో తెలియదు. కాంగ్రెసు బురఖా వేయగానే చేసిన తప్పులు అన్నీ మాఫీ అయిపోతాయన్నట్లుగా కనబడుతున్నది. పంచాయతీ కమిటీ Vice-Chairman, కమిటీ మెంబర్లు నెలకు ఒక పిటీషను చొప్పున ప్రభుత్వానికి పంపిస్తున్నప్పటికినీ, ఆయనమీద చర్య తీసుకొనడము అనేది కనిపించదు. పంచాయతీ డబ్బు అయినను అదికూడ ప్రభుత్వము సొమ్మేకనుక, అది కాజేసిన వారిని యింకా అలాంటి హోదాలలో ఉంచడము మంచిదికాదు. ఆయనను వెంటనే తొలగించాలని కోరుతున్నాను.

తరువాత ప్లానింగుకు సంబంధించిన విషయములు చెప్పదలచుకున్నాను. శ్రీ కె. ఎల్. నరసింహారావుగారు కొన్ని సంగతులు చెప్పారు. నేను ఇప్పుడు ఆ లెక్కల వివరములలోకి పోదలచలేదు. అక్కడ పనిచేస్తున్న B. D. O. నూ, ఇంకా కొంతమంది కలిసి ప్రభుత్వము ఇచ్చిన డబ్బును తింటూంటే, ప్రభుత్వము తీసుకున్న చర్య ఏమిటి? ఆయన public institution కు చెందిన డబ్బు

దిగ్రమింగి హాయిగా కూర్చుంటే, ప్రభుత్వము ఏలాంటి విచారణగాని, చర్య గాని తీసుకోకుండా ఉన్నది. పైగా ఆయనకు రక్షణకూడ ఇస్తున్నది. ఇది సాకుగా తీసుకుని ఇతర ప్రెసిడెంట్లుకూడ ఆ విధముగ చేయవచ్చుననే భావము ప్రభుత్వము కలుగజేస్తున్నదని ప్రజలు అనుకోక తప్పదు. ఆయన డబ్బు కాజేసి కాంగ్రెసుబురఖా వేసుకుంటే, ప్రభుత్వము రక్షణ ఇస్తుందని అనుకోవచ్చునా అని అడుగుతున్నాను. కరపత్రములో వేసిన విషయములు చూచి నేను మాట్లాడడము లేదు. Actual గా చేసినది రుజువు కాగలవే నేను మీ దృష్టికి తెస్తున్నాను. మరొక ఉదాహరణ చెబుతున్నాను. భువనగిరి తాలూకులో ఉన్న ఒక గ్రామములో ఒకచేద బావిని త్రవ్విన సందర్భములో ప్రభుత్వము యిచ్చే subsidy కోసము దరఖాస్తు చేశాడు. దరఖాస్తుదారుడు subsidy తెచ్చుకోటానికి పోతే నాలుగువందల రూపాయలు ఇవ్వవలసివుంటే, 350 రూపాయలే ఇచ్చారట. సరే 50 రూపాయలు లంచముకాబోలు అని ఊరకున్నాడు. రశీదులు వ్రాయించుకునేటప్పుడు ఆ ఆఫీసుకు ఒక రశీదు కావాలి అని, ఇంకొక ఆఫీసులో ఇంకొక రశీదు కావాలని రెండు రశీదులు 4 వందల రూపాయలకు తీసుకున్నాడట. ఆయన ఎనిమిది వందలకు రశీదులు తీసుకున్నారేమి? ఇచ్చినది నాలుగు వందలేకదా అని అడిగితే, దానికి జవాబు చెప్పరు. ఇలాంటి అన్యాయములు, అక్రమములుకూడ జరుగుతున్నవని ప్రభుత్వముదృష్టికి తెస్తున్నాను. నేను ఈ విషయమును గురించి ఎవరో చెప్పిన మాటలు వినివచ్చి చెప్పడము లేదు. ఈ విషయాన్ని గురించిన details అన్నీ సేకరించి, ఒక కరపత్రము వేయించి అధికార్లకు పంపడము జరిగింది. ఆ రెండు రశీదులు భువనగిరి తాలూకులో ఉన్నవి. దర్యాప్తు చేయించవచ్చు. విచారణ చేయిస్తే, అసలు విషయము బైటపడుతుంది. రుజువు కావటానికి అవకాశము ఉన్నది. మంత్రిగారు విచారిస్తారని ఆశిస్తున్నాను. తరువాత నారాయణరెడ్డిగారు కూడ వారి గ్రామముసంగతి కూడ చెప్పారు. అక్కడ ఒక స్కూలు కట్టారట. దానికి actual గా అయిన ఖర్చు అంతా చేరి మొత్తము 1600 రూపాయలు. కాని accounts books లో చూస్తే రు. 4,500 లు అని వ్రాయబడి యున్నది. మిగత సొమ్ము తినకపోతే ఏమైనట్లు? ఆ విషయమును ఎవరో రిపోర్టు చేయగా ఆయనను suspend చేశారు. Suspend చేసినతరువాత ఆయన తను వాస్తవముగ ఖర్చు చేసినట్లుగా రశీదులు పుట్టించటానికి వారిదగ్గరకు, వీరిదగ్గరకు తిరుగుతున్నాడు. కోగిపేటలో 40 వేలు కాబోలు Cheque cash చేశాడు. ఈ విషయమును గురించి బస్వా మానయ్యగారు కూడ చెప్పారు. ఆ డబ్బు తెచ్చి ఇక్కడ కొంతమందికి, అక్కడ కొంతమందికి ఇచ్చి "మీరు నా తరఫున సాక్ష్యము చెప్పండి" అని బ్రతిమలాడుకుంటున్నాడు. ఈ మధ్య నేను ఒక విషయమును గురించి విన్నాను. అది ఎంతవరకు నిజమో తెలియదు.



Account Books audit చేయాలని audit party వెళ్ళిందట. వారు వచ్చేది తెలుసుకుని Cash Books లో సంతకములు పెట్టి వచ్చారు. Cash Books మూడింటిలో, ఒకటి కొత్త బుక్కు. పాత బుక్కులలో మా సంతకములు ఉన్నవే. ఈ మూడవ బుక్కులో మా సంతకములు లేవేమి అని Auditor ప్రశ్నిస్తే, దానికి జవాబు లేదు. ఈ పంచాయతీ బోర్డు అంతా nominated members. వాళ్లు ఆయనను ప్రెసిడెంటుగా ఎన్నుకున్నారు. అందులో మా వాళ్ళను మెంబర్లుగా రానియ్యలేదు. డబ్బు దిగమ్రింగటానికి వీలు కాదని మా పార్టీ వారిని రానివ్వకుండా చేశారు. మా పార్టీ వారు ఉంటే వాళ్ళు చేసిన పనులు బైటపడుతాయని మా పార్టీ వారిని రానివ్వలేదు. 70 మందికి పైగా applications ఉంటే అందులో మా వాళ్ళను ఒక్కరిని అయినా తీసుకోలేదు. అక్కడ జరిగే సంగతులు మేము రుజువుచేస్తామని చెబుతున్నప్పటికినీ ఇంతవరకు ఏలాంటి చర్య కూడ తీసుకున్నట్లు లేదు. ఇలాంటి misappropriation కు ప్రభుత్వము కూడ దోహదమిస్తున్నదని ప్రజలు ఎందుకు అనుమానించరు? ఆ డబ్బు తిన్నది ఆయన ఒక్కరే కాదు. ఆ group కు సంబంధించినవారు, ఆఫీసర్లు, చాలామంది ఉంటారు. ఈ misappropriation district level లో జరిగి ఉంటుందని అనుమానము ఉన్నది. ఎందుకంటే enquiry report పంపించడములో district level లో దీనికి సంబంధము ఉన్నవారందరికీ అనుకూలముగ రిపోర్టు పంపించారని మేము వింటున్నాము. ఇంతవరకు సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయలదాకా అందరుచేరి దిగమ్రింగినట్లుగా accounts వల్ల తెలుస్తున్నది. వాళ్ళు అందరు చాలా సంతోషముగ ఖర్చుచేస్తున్నారంటే, అంత డబ్బు వారికెక్కడిది? అక్కడ జరిగిన work కు తగినట్లు ఖర్చు Account Book గాని, work గాని చూపవు. ఈ విషయమును గురించి మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటారని అడుగుతున్నాను.

మరొక విషయము కూడ చెబుతున్నాను. శివనగర్ అనేది ఒక పల్లె గ్రామము. అక్కడ ఒక పార్కు కట్టించారు. ఆ పార్కుకు గాను చేసిన పని ఏమిటో చెబుతాను. చుట్టూ ముళ్ళతీగ వేశారు. నాలుగు సిమెంటు బెంచీలు వేశారు. ఇవి తప్ప అక్కడ చేసింది ఏమీ కూడ కనబడదు. అంతకు తప్ప అందులో చెట్లు వేయలేదు. ఈ కాస్తపనికి వెయ్యి రూపాయలు ఖర్చుచేశారని చెప్పారు. ఆ గ్రామానికి ఒక approach road సుమారు ఒక ఫర్లాంగు దూరము ఉంటుంది. వేశారు. దానికి పోసిందల్లా మట్టి మాత్రమే. అంతకు తప్ప కంకర అయినా పోయలేదు. ఇదేనా Planning అంటే? Planning క్రింద యిచ్చిన డబ్బు దీనికోసమేనా ఉపయోగించేది? దానివల్ల ప్రజలకు కలిగిన లాభము ఏమిటి? రోడ్లువేస్తాము అంటే, ప్రజలు వద్దనరు. కాని అది ప్రజలకు ఉపయోగించేదిగా ఉండాలి, మట్టితో పోసిన రోడ్డు మాత్రము ఎందుకు? అది అవసరమే

లేదు. అదేవిధముగ అక్కడ ఒక అంగూరు తోట వేయాలని ఒక electric pump తీసుకునివచ్చి పెట్టారు. దానిని తీసుకునివచ్చి యిప్పటికి దరిదాపు రెండు సంవత్సరములు కావచ్చింది. అంగూరు తోట వేయకపోగా, ఆ pump అక్కడ ఎండకు వానకు తడిసి తుప్పుపట్టిపోతున్నది. అది ఊరకనే ఉంచడము ఎందుకు? మాకైనా యిస్తే మేము మంచినీరు దానిద్వారా సప్లయి చేసుకుంటాము అని ప్రజలు కోరుతున్నారు. దవాఖానా కట్టిస్తామని ఒకచోట ఏర్పాటు చేశారు. దానికి ఎంత ఖర్చు చేశారో దర్యాప్తు చేయాల్సి ఉన్నది. ఆ దవాఖానా open చేయటానికి కేంద్రమంత్రి, శంకరరావుదేవ్ గారు వచ్చి open చేశారు. దానికి ప్రజలుకూడ కొంత donation ఇచ్చారు. ఇంత వరకు జరిగిన పని ఏమిటంటే, basement మాత్రము వేశారు. అంతకంటే ఏమీ చేయలేదు. అది జరిగిన తరువాత, మరల అక్కడ చేసిన పని యేమీ లేదు. అది ఇప్పుడు village level worker యొక్క ఇల్లుగా మారిపోయింది. ఆ దవాఖానా ఎక్కడికి పోయిందో అంతులేదు, కాబట్టి ఈవిధముగ ఒక్కొక్క గ్రామము ఉదాహరణగా తీసుకుని చెప్పాలంటే ఎన్నో సంగతులు బైట పడు తాయి. ఆ దవాఖానాకు ఎంత డబ్బు ఖర్చుచేసిందిన్నీ, ఏ విధముగ ఖర్చు చేసిందిన్నీ చెప్పమంటే చెబుతాను. ఈ దవాఖానాను గురించి ఆయన ఖర్చు చేశానని చెప్పి తిన్నటువంటి డబ్బు ఎంతో దర్యాప్తు చేయిస్తే తెలుస్తుంది. రుజువు అయిన తరువాత ఆయనను దండించండి. ఈ విషయములను గురించి విచారించటానికి కేంద్రమునుంచి ఒక అధికారిని పంపటానికి ప్రభుత్వము ఎందుకు ధైర్యము చేయదు? పాత మంత్రివర్గముపోయి క్రొత్త మంత్రివర్గము వచ్చింది. పాతమంత్రిగారు వెళ్ళారు. కొత్తమంత్రిగారు వచ్చారు. ఈ విషయములో enquiry జరగకుండా పాత మంత్రివర్గము లెవెల్ లో ప్రయత్నము చేస్తున్నారు. అలాంటి ప్రయత్నమును ప్రభుత్వము ఎదుర్కొని కనీసము ఈ మంత్రివర్గము లెవెల్ లోనైనా enquiry చేయించమని కోరు తున్నాను. Enquiry చేయించండి. అసలు విషయం బైటపడుతుంది. Result అయిదారు నెలలలో అటో యిటో తేలుతుంది. పోనీ, ప్రభుత్వము యొక్క అనుమతి లేకుండా ఎక్కువ ఖర్చు చేశారా అంటే, అది ఎక్కడ ఖర్చుచేశారో, ఎంతఖర్చుచేశారో, ఖర్చు పెట్టిందయినా ప్రజలకు ఉపయోగకరముగ ఉన్నదా, చెప్పమనండి. తరువాత కోళ్ళ పెంపక కేంద్రాలు అని మూడు కేంద్రాలు పెట్టారు. ఆ కేంద్రాలకుపోయి చూడండి. అందులో ఒక్క కేంద్రంలోకూడ ఒక్క కోడి అయినా లేదు. అసలు కేంద్రాలే ఎత్తివేశారు. ఆ కేంద్రాలకు ఒక్కొక్కదాని క్రింద ఎంత ఖర్చు అయిందో ఆలోచించండి. ఆ మూడు కేంద్రాలలో వేసిన జాలర్లు (జాళీలు) కూడ లేవు. దీన్ని గురించి కూడ విచారణ చేయవలసియున్నది.



తరువాత ప్లానింగుకు సంబంధించిన విషయము ఒక్కటి చెప్పి ముగిస్తాను. ప్లానింగు డిపార్టుమెంటులో B. D. O. ల సెలక్షను గురించి ఒక్క విషయము విన్నాను. ప్లానింగు డిపార్టుమెంటులో 7 years సర్వీసు చేసిన వారికి B. D. O. లుగా ప్రమోషను తెచ్చుకోటానికి అవకాశము ఉన్నదని విన్నాను. అది ఎంతవరకు నిజమో తెలియదు. Planning Department లో Direct గా S. E. O. లుగా recruit అయినవారు కాకుండా ఇతర డిపార్టు మెంట్లునుంచి వచ్చినవారు కూడ ఉన్నారు. వీరికే B. D. O. లు కావటానికి ఎక్కువగ అవకాశము ఉన్నదని, direct గా S. E. O లుగా వచ్చిన వారికి అవకాశము లేదని తెలిసింది. ఇది ఎంతవరకు నిజమో చెప్పమని మంత్రిగారిని కోరుతున్నాను. Seniority చూచే సందర్భములో S.E.O. లలో కూడ స్త్రీలు ఉన్నారు గనుక promotion ఇచ్చే సందర్భములో వారినికూడ B. D. O. లుగా చేయటానికి ఆలోచించమని కోరుతున్నాను. స్త్రీల విషయ ములో కూడ seniority చూడాలని కోరుతున్నాను. ఒక్క మగవారికే యీ seniority question పెట్టక, స్త్రీల seniority కూడ చూచి వారిని కూడ B. D. O. లుగా promote చేసే అవకాశము కలుగజేయాలని కోరుతూ, అధ్యక్షులవారు నాకు ఈ అవకాశము ఇచ్చినందులకు వారికి నా ధన్యవా దాలు అర్పిస్తూ ముగిస్తున్నాను.

*శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాద్): అధ్యక్షా, మూర్ల కోలది సంవత్స రాలుగా సాగుతున్న ఈ ప్రభుత్వ పరిపాలనలో అధికార వికేంద్రీకరణ జరగ డమువల్ల పరిపాలనలో గొప్పమార్పు వచ్చింది. వాటియొక్క Rules and Regulations ను బట్టి చూస్తే వెనుకటి కాలములోకూడ పెద్దపెద్ద పట్టణముల లోనే అభివృద్ధిపనులు సాగుచు వచ్చినవి. అవి ఇప్పుడుకూడ అదేవిధముగ జరుగు తున్నవి చూస్తున్నాము. భారతదేశ చరిత్రలో ఏ ప్రభుత్వముకాని, మన ప్రభు త్వముకాని పల్లెసీమలయొక్క అభివృద్ధికోసము ఈ నాడు ఎంతడబ్బు ఖర్చు చేస్తున్నదని చూస్తే, అదేమి కన్పించదు. అయితే Community development works విషయములో మాత్రము కొంతశ్రద్ధ తీసుకుంటున్నట్లుగా ఉన్నది. ఈ పనులకు సంబంధించిన various శాఖలను అన్నిచేర్చి ఒక్క Community Development Department గా రూపొందింపచేసినట్లుగా కనబడుతున్నది. అయితే Agriculture Department, Cooperative Department, National Extension Schemes కు సంబంధించినశాఖ వీటినిచేర్చి ప్రత్యేకంగా మరొక డిపార్టుమెంటుగా మార్చటానికి కారణము ఏమిటి అని ఆలోచిస్తే, ఈ departments ఎన్ని ఉన్నప్పటికినీ, మనకు ప్రజాప్రభుత్వము జరుగుతున్నదని ప్రజలు చేసుకు చెప్పుకోటానికి తప్ప, మరి దేనికికూడ ప్రయోజనము కాన్పించదు.

opinion వచ్చింది. దానినంతా పరిశీలిస్తున్నాము. ఆ Act అంత తృప్తికరంగా లేదు. పంచాయతీ సమితులకు యిచ్చిన మాదిరిగా కొన్ని powers disintegrate చేసి మునిసిపల్ కౌన్సిల్సుకు యివ్వవలెననే ఉద్దేశంకలవాడిని నేను. మునిసిపల్ ఛేంబర్ మీటింగ్ ఉన్నది. దానిలో ఖుణ్ణీ పరిశీలించి మునిసిపల్ పరిపాలన ఏ ఆటంకము లేకుండ జరిగేలా కొన్ని పవర్సు యివ్వాలనే ఉద్దేశం ఉన్నది, Public opinion గా కొంత భోగట్టా వచ్చింది. మరల పరిశీలించి తప్పకుండా వచ్చే అగస్టులో గాని, సెప్టెంబరులో గాని బిల్లును ఈ అసెంబ్లీలో ప్రవేశపెట్టవలెనని అనుకొంటున్నాను. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు హైదరాబాదు, సికిందరాబాదు మాస్టర్ ప్లాన్ గురించి మాట్లాడారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఒక ఈ జంటనగరములకే కాదు. ఆంధ్ర ప్రదేశ్ లోని urban development కు Master Plans తయారుచేస్తున్నారా అని అడిగాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : అది కొంచెము కష్టమేమో. ప్రతి మునిసిపాలిటీకి Master Plan తయారుచేస్తాము. దానికి 20 వేల ఖర్చు అవుతుంది. అన్ని మునిసిపాలిటీసుకు ఒకేసారి చేయాలంటే కష్టము. Technical staff లేదు. కొద్దిమంది ఉన్నారు. కొన్ని మునిసిపాలిటీసుకు తయారుచేస్తున్నారు. సంవత్సరానికి రెండు, మూడు తయారు అయితే అయిదారు సంవత్సరాలలో మేజర్ మునిసిపాలిటీలకు, సిటీ మునిసిపాలిటీలకు Master Plans తయారు అవవచ్చును. లేనిచో మునిసిపల్ లిమిట్స్‌కు అవతలకుపోయి ప్లాను లేకుండ ఇండ్లు కడుతున్నారు. ఇది లేకుండ Master Plans తయారుచేయాలి. కాని మనకు కావలసిన technical personnel లేకుండ ఉన్నారు. అందువలన ప్రతి సంవత్సరం ఒకటి రెండు మునిసిపాలిటీస్‌కు మాత్రం తీసుకొని తయారుచేస్తారు అని చెబుతూ Cut-motions అన్నీ withdraw చేసుకోవాలని కోరుతున్నాను.

*శ్రీ జె. ముత్యాలరావు (గజ్వేల్ - రిజర్వుడు) : గత హైదరాబాదు ప్రభుత్వం చేసిన Municipal Corporation Act ఉన్నది. దానిలో ఒక క్లాజు ఉన్నది. $\frac{3}{4}$ th majority ఉండాలని అందరికీ తెలుసు. ప్రజాభిప్రాయము కనుక్కొని చేయవలెను గాని జబర్దస్తీగా తీసుకువచ్చి ఒక క్లాజు పెట్టి నెత్తిన రుద్దితే బాగుండదు. ప్రజా ప్రతినిధులు ఉన్నారు. వారిని కనుక్కొని చేస్తే బాగుంటుంది. అమెండ్ మెంట్ లేవద్దు అని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : చేయాలని కొందరు, వద్దని కొందరు. దాని విషయంలో అభిప్రాయభేదము ఉన్నది. Represent చేసుకోవచ్చును, deputation వెళ్ళవచ్చును.



### DEMAND No. XXXV - Local Administration.

*Sri N. Peddanna* : Sir, I beg leave of the House to withdraw my cut motion, namely :

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Rs. 100

తెలంగాణా ప్రాంతంలో మునిసిపాలిటీ ఎన్నికలు జరిగి దాదాపు 7 సంవత్సరములు గడచినను వాటియొక్క కాలపరిమితి గడచిపోయి చాలా కాలము అయినను ఇంతవరకు మునిసిపల్ ఎన్నికలు జరుపక జాప్యము చేయుచున్నందుకు.

The motion was by leave of the House withdrawn.

*Srimathi A. Kamala Devi* : Sir, I beg leave of the House to withdraw my cut motions namely :

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Re. 1

హైదరాబాదు గ్రామ పంచాయతీ చట్టం ప్రకారం ఆయా పంచాయతీ కమిటీలకు ప్రభుత్వం గ్రామ భూ ఆదాయమునుండి నూటికి 15 రూపాయలు ఇవ్వకపోవటము గురించి.

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Re. 1

రాష్ట్రములో పాత పంచాయతీ మునిసిపాలిటీలకు యింకా ఎన్నికలు జరుపకపోవుట గురించి.

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Re. 1

గ్రామ పంచాయతీలకు ఆయా గ్రామ శివారు, గ్రామ కంచాలందుగల ఫలవృక్షాల, ప్రభుత్వ భూములపై వాటికి అధికారం ఇవ్వకపోవుట గురించి చర్చించుటకు.

The motions were, by leave of the House, withdrawn.

*Sri P. Rajagopal Naidu*: Sir, I beg leave of the House to withdraw my cut motions namely :

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Re. 1

For not conducting elections by secret ballot in Panchayat elections.

*Sri P. Rajagopala Naidu* : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(To criticise the Government for not having started a public scheme to manufacture sugar from neera in Kasiralla in Chittoor taluk to provide employment to the unemployed ex-tappers.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(To criticise the Department in having stock witness to give false witness in prohibition cases.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(For discussing the failure of the Government in implementing prohibition in the State.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(To criticise the Government regarding its failure to eradicate corruption in the Excise Department.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(To criticise the Government for harassing the poor people and filing false cases upon them.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(To criticise the Government for collecting tree tax at the rate of Rs. 3 per tree from the tappers.)

*Mr. Speaker* : Motions moved.

*Sri P. Chokka Rao* : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(తెలంగాణాలో అబ్కారీ మహాలాను వేరుగా గీత పారిశ్రామికులకు ఇవ్వక బజారున వేలం పెట్టి గీత పారిశ్రామికులను దోచుకునే మధ్య దళారీలకు ఇచ్చే ప్రభుత్వ విధానం గురించి.)



To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(అబ్కారీ సొసైటీలను కొన్ని గ్రామాలను కలిపి చేసినందులకు వేరుగా గీత పారిశ్రామికులకు లాభము కాకుండ మధ్య దళారీలకు అవకాశం కలిగించే ప్రభుత్వ పద్ధతి గురించి చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(కరీంనగరం గీత పారిశ్రామిక సొసైటీ గత సంవత్సరం ఎలాంటి లెక్కలు సక్రమమైన పద్ధతిలో చూపించనప్పటికి దానిపై యింతవరకు ఏలాటి చర్య తీసుకోనందులకు.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(అబ్కారీ వ్యాపారాలను బహిరంగ వేలముగా పెట్టి, గీత పారిశ్రామికులకు వేరుగా యివ్వకుండా వారిని దోచుకునే మధ్య దళారీలకు ఇచ్చే ప్రభుత్వ విధానాన్ని చర్చించుటకుగాను.)

*Mr. Speaker* : Motions moved.

*Sri Vavilala Gopalakrishnayya*: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(To impress upon the Government to expedite the collection of the arrears of excise in Telangana and caution the Government in not drastically taking steps to eliminate corruption in the Excise Department in the whole of the State.

*Mr. Speaker*: Motion moved.

*Srimati A. Kamala Devi*: Sir, I beg to move :

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(తెలంగాణాలో కల్లుగీత వృత్తియేగల వీర కుటుంబాలకు అబ్కారీ మహాలాలను ఇవ్వక పోవుటగురించి పెద్ద అబ్కారీ ముస్తాజర్లకే సహకార సంఘముల పేరుతో వారికి ఇచ్చుట గురించి చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(తెలంగాణాలోగల చిన్న చిన్న అబ్కారి ముస్తాజర్లు బాకీపడియున్న అబ్కారి బకాయిలను ఇండ్లు, పశువులను స్వాధీనపరచుకొని నిర్బంధ వసూళ్లకు ప్రభుత్వం పూనుకొనుటగురించి చర్చించుటకు.)

*Mr. Speaker :* Motions moved.

*Sri B. Dharma Bhiksham :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(ఎక్సైజు బకాయిలు లక్షలుగ, వేలుగ రూపాయలు చెల్లించని పెద్ద కంట్రాక్టర్లుకు తిరిగి మామూలాలివ్వటం, బకాయిలు వసూళ్ళకు పూనుకోక వెనుక వేసుకొను ప్రభుత్వ విధానమును చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘముల నెలకొల్పుటకు గాను ఇప్పుడున్న గ్రూపులను రద్దుపరచి గ్రామాలను యూనిటుగ సహకార సంఘాలు నెలకొల్పుటకు బదులు, గ్రూపులకు సహకార సంఘాలనిచ్చి పెద్ద కంట్రాక్టర్లుకు సహాయపరుస్తున్న ప్రభుత్వ విధానమును చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs, 68,80,000 for Excise Department by Rs. 100

(1946 నుండి 1951 వరకు అనగా మొదట జరిగిన జనరల్ ఎన్నికలనాటి వరకున్న అబ్కారి బకాయిలన్నీ రద్దుపరచకుండా గత హైదరాబాదు ప్రభుత్వ నిర్ణయం ప్రకారంగా 1956-57 సంవత్సరాల అబ్కారి బకాయిదారుల బకాయిలను రద్దుపరచి వారి డిపాజిట్లు వడ్డీతో యుక్తంగా వారికి అప్పజెప్పనందులకు చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Departmene by Rs. 100

(సహకార కల్లుగీత పారిశ్రామిక సంఘాలు, ఇపుడున్న గ్రూపులను రద్దుపరచి, గ్రామ సహకార సంఘాలకు మామిలా ఇవ్వాలన్న సూత్రాన్ని అమలు పెట్టకపోవటంగురించి చర్చించుటకుగాను.)

*Mr. Speaker :* Motions moved.



*Sri J. Ananda Rao :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(అబ్కారి బకాయీల వసూళ్ళ సందర్భంలో చిన్నబకాయిదార్ల విషయములో విపరీత చూపడం — పెద్దలు అధికారపార్టీలోనే చేరటమో, వారి అండతోనో తమ బకాయిలను చాలావరకు మాఫీ చేయించుకోవటంకు నిరసన తెలుపుతూ)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(అబ్కారి కంట్రాక్టర్ల పద్ధతినే పూర్తిగ త్వరలో రద్దుపరచి సర్వత్రా గత సహకార సంఘాలను అన్నిపార్టీల సహకారంతో ఏర్పాటుచేసే పద్ధతిని అమలు పరచనందుకు విచారం తెలుపుతూ.)

*Mr. Speaker :* Motions moved.

*DEMAND No. XXIV - Industries Rs. 1,98,15,900.*

*Sri G. Yallamanda Reddy:* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(రాష్ట్రములో రెండవ ప్రణాళికా కాలములో చెప్పుకోదగిన పరిశ్రమాభివృద్ధి జరుగలేదు. ఈ విషయములో రాష్ట్రప్రభుత్వము కేంద్రమునుండి సహాయము పొందుటకు, తగువిధంగా వొత్తిడి తీసుకురానందుకు, కేంద్రము యొక్క నిర్లక్ష్యవైఖరిని గురించి చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(రాష్ట్రములో మైకా పరిశ్రమాభివృద్ధికిగాను, సరయిన ఎగుమతులు సాధించుటకుగాను, ప్రభుత్వము తగిన చర్యతీసుకోనందుకు.)

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(రెండవ పంచవర్ష ప్రణాళికా కాలములో రాష్ట్రములో చెప్పుకోదగిన ఒక్క పెద్ద పరిశ్రమనుకూడా స్థాపించలేకపోయినందుకుగాను.)

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(రాష్ట్రములో కోఆపరేటివ్ చక్కెర ఫాక్టరీలకు షేరుధనము వసూలు చేసికూడా, ఫారిన్ ఎక్ఛేంజి లేదని వాటి నిర్మాణము వాయిదా వేసినందులకు, తగిన ఫారిన్ ఎక్ఛేంజి కేంద్రమునుండి సంపాదించలేకపోయినందుకుగాను.)

*శ్రీ పల్లిపూడి రాజేశ్వరరావు (దివి - రిజర్వుడ్) : అధ్యక్షా, శ్రీమతి సదాలక్ష్మిగారి ఎన్నిక నాకు ప్రత్యేకంగా సంతోషం కలిగించింది. శివషణ్ముఖం పిళ్ళేగారు స్పీకరు చేసిన తరువాత మరల హరిజను డెవరైనా అధ్యక్షస్థానాన్ని అలంకరించే అవకాశం కలుగుతుందా అనే సందేహం ఉండేది. అమ్మన్న రాజా గారు డిప్యూటీ స్పీకర్ చేసిన తరువాత మరల ఎవరైనా స్త్రీ ఆ స్థానం అలంకరిస్తారా అనుకునే వారము. ఈ ఎన్నికతో రెండూ తీరాయి అని అనుకుంటున్నాము. పేపరులో ఈ వార్త చూచినపుడు నాడు ఈ స్థానానికి ఎన్నిక కావడంతో చాల సమస్యలు పరిష్కారం అయినాయని అన్నాను. తెలంగాణా నుంచి హరిజను లెవరికి ప్రాతినిధ్యం లేదనే సమస్య తీరిపోయింది. భారత దేశంలో ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్‌కు హరిజనుడైన సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా అయారని అనుకున్నాము, ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత ప్రప్రథమంగా హరిజన స్త్రీ ఉపాధ్యక్ష పదవికి ఎన్నుకోబడడం కూడా కాలానుగుణ్యంగా ఉందేమో అనుకుంటున్నాను. సంజీవయ్యగారిని ప్రత్యేకంగా అభినందించవలసిన అవసరం మరొకటి ఉంది. హరిజనులలో భేదాభిప్రాయాలు లేవు. అందరమూ అన్నదమ్ములుగా ఉండవలసినవారమే. హరిజనులలో ఎన్నో తెగలున్నా సోదరభావంతో మేము జీవించగలము. వారి మనోనిగ్రహం, ఉదారత సదాలక్ష్మిగారిని ఎన్నుకోవడంలో చూపించారు. అందుకు ప్రత్యేకంగా హరిజను లందరి తరఫునా సంజీవయ్యగారిని అభినందిస్తున్నాను. ముఖ్యంగా సంతోషిస్తున్నానని చెప్పడంలో నా ఉద్దేశం— సదాలక్ష్మిగారికి మాకు ఎన్నో ఆర్గనైజేషన్సులో సంబంధం ఉంది. భారతీయ చర్మకార సంఘం అని All India సంఘం ఉంది; నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన జోనల్ సంఘం ఆఫీసు ఇక్కడ ఉంది. ఆమెను జోనల్ సంఘానికి అధ్యక్షులుగా కూడ ఎన్నుకున్నారు. వారిని నేను తరచుగా కలుసుకుంటున్నపుడు ఎపుడూ ఆర్గనైజేషన్ గురించి ఎంతో ఉత్సాహంతో పని చేస్తూ ఉండేవారు. మేము తిరుగలేని పనులలో కూడ వారు కలిగించుకొని మొత్తం మీద హరిజనులకు గణనీయమైన సేవ చేస్తున్నారు. అందుచేత కాంగ్రెసు పక్షంవారిని ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా ఈ ఎన్నిక సందర్భంలో అభినందిస్తున్నాను. శివషణ్ముఖం పిళ్ళేగారు అధ్యక్షులుగా వున్నపుడు అశేషమైన కీర్తిని ఆ స్థానానికి సంపాదించి పెట్టారు. ఈనాటికి భారతదేశంలో అనేక ప్రాంతాలలో వారిచ్చిన రూలింగ్సు పాటిస్తున్నారు. అలాంటి గౌరవం కీర్తి వీరుకూడ తీసుకువస్తారని ఆశిస్తున్నాను. ఈ పదవిని వారు సక్రమంగా నిర్వహించి హరిజనులు తమకు అవకాశా లిచ్చినపుడు ఏ పదవులలోనైనా ఇతరుల కేమాత్రం తీసిపోరనే కీర్తిని తీసుకువస్తారని ఆశిస్తున్నాను. వారు కాంగ్రెసు



పక్షమునుంచే ఎన్నుకోబడినప్పటికి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన తరువాత కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలనే సంబంధం లేకుండా వ్యవహరించవలసి ఉంది. ఆ కొరతను తీర్చి హరిజనులయొక్క, కాంగ్రెసుపక్షం యొక్క, శాసన సభ యొక్క గౌరవాన్ని నిలుపుతారని నమ్ముతూ భగవంతుడు వారికి ఆయురారోగ్యములు ఇవ్వాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీమతి కమలాదేవి (ఆలేర్) : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఈనాడు ఒక స్త్రీని ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకోవడం కాంగ్రెసు పక్షానికి శాసనసభకే కాక మా స్త్రీలందరికి ఎంతో ఆనందదాయకమైన విషయమని నేను అనుకుంటున్నాను. నేడు స్త్రీలు ఎంతో వెనుకబడివున్నా సదాలక్ష్మిగారు వెనుకబడ్డ స్త్రీ లోకానికేకాక హరిజనకులానికి కూడ చెందినవారు కాబట్టి ఈ రెండువర్గాలకు- ఏ విధంగా మసూమా బేగంగారు మంత్రి కావడంవల్ల స్త్రీలకు ముస్లిం ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించారో- అదే విధంగా డిప్యూటీ స్పీకర్ కావడంవల్ల ప్రాతినిధ్యం వహించవలసి ఉంటుంది. వారిని పార్టీ తరఫున ఇదివరకే అభినందించారు. మా మహిళల తరఫున వారిని అభినందిస్తూ, వారు తమ విధులను స్పీకరుగారి ఆశీర్వచనాలతో సక్రమంగా నిర్వహిస్తారని ఆశిస్తూ నేను ప్రత్యేకంగా వారిని అభినందిస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : అధ్యక్షా, హరిజనోద్యమంలో వీరేశలింగం పంతులుగారు ప్రప్రథమంగా అస్పృశ్యతా నివారణ ప్రారంభించారు, ఆనాటినుంచి ఆంధ్రచరిత్రను వెదికితే ఒక elected post కు అందరుకలిసి ఏకగ్రీవంగా ఒక హరిజనుణ్ణి ఎన్నిక చేయడం ప్రథమంగా సదాలక్ష్మిగారిని ఎన్నుకోవడమే అనిపిస్తుంది. ముఖ్యమంత్రిగా సంజీవయ్యగారు ఎన్నుకోబడినారనుకోండి. అది కాంగ్రెసు పార్టీ చేసిన నిర్ణయం, ఇది ఆంధ్రదేశంలోని ప్రజాప్రతినిధులందరు కలిసి ఏకగ్రీవంగా చేసిన ఎన్నిక కాబట్టి ఇది చాల ముఖ్యమైనది. మనం వీరేశలింగం పంతులుగారి అడుగుజాడలలో నడుస్తున్నాము. తరువాత గాంధీగారి ఉద్యమం మనలనందరిని ఒకదారిలో పెట్టింది. నేను సదాలక్ష్మిగారిని అభినందిస్తున్నాను, వారు శాసనసభకు వచ్చిన తరువాత అప్పుడప్పుడు వారిని కలవడం ఉంది. వారికి ఆసక్తి ఉంది చదవాలని, సేవ చేయాలని, ఆమెగారికి చాల బాధ్యతలు వచ్చినట్లు తోస్తుంది. ఆంధ్రోద్యమం తోను ఆంధ్రచరిత్రతోను మిళితమైపోయిన చరిత్రమిది. వారుకూడ మీ దగ్గర అనుయాయులుగా రాబోతున్నారు కాబట్టి మీరు ఏ traditions highest traditions గా భావిస్తున్నారో అటువంటి త్యాగం, శీలం మొదలైనవాటిని నిలబెట్టి, మీరు అన్ని గ్రూపులను ఏవిధంగా ఉత్సాహపరుస్తున్నారో అట్లానే వారు నిర్వహించగలరని ఆశిస్తున్నాను. వారిది చిన్నప్రాయం ; భవిష్యత్తు చాల

మిస్టర్ స్పీకర్ : గౌరవ సభ్యులు ఇప్పుడు ఆ విషయం చెప్పారు గనుక, తక్షణమే ఆ విషయం కనుక్కొంటాను. ఇదే first time ఆ విధంగా వినడము. సెక్రటరీగారికి దాన్నిగురించి చెబుతాను అది P.W.D. వారు చేస్తారు.

## BUDGET FOR THE YEAR 1960-61 VOTING OF DEMANDS FOR GRANTS

### *DEMAND No. II - Excise Department—Rs. 68,80,000*

### *DEMAND No. XXIV - Industries—Rs. 1,98,15,900*

### *DEMAND No. XLII - Capital Outlay on Industrial Development Rs. 3,39,63,400*

*శ్రీమతి ఎ. కమలాదేవి (ఆలేరు) : అధ్యక్షా, మనము నిన్నటినుంచి, Co-operation, Excise, పరిశ్రమల విషయాలు discuss చేస్తున్నాము. Excise విషయంలో మనకు మొట్టమొదటి సారిగా ఈ బాకీ మాలికానా సమస్యఉన్నది. రైతులకు తమ పట్టాభూములలో ఉండే చెట్లుగురించి, హైదరాబాదు గవర్నమెంటు ఉన్నప్పుడు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఆ రైతులకు మనియార్డరు ద్వారా డబ్బు అందించే పద్ధతి ఉండేది. కాని ఆంధ్రప్రదేశ్ అయిన తరువాత, రెండు, మూడు సంవత్సరాలైనప్పటికిని వాళ్ళ చెట్లకు రావలసిన డబ్బు అందడం లేదు. రెండు మూడు సంవత్సరముల కొకసారి వారికి అందచేయడం జరిగింది. ఇప్పుడు రెండు సంవత్సరములనుంచి వాళ్ళకు డబ్బు రావడం లేదు. కనుక వెంటనే వాళ్ళకు రావలసిన డబ్బు, మనియార్డరు ద్వారా అందచేయ వలెనని కోరుతున్నాను. తరువాత Co-operative Societies ఉన్నాయి. Excise, Co-operative Societies విషయంలో group system పెట్టిన సందర్భాలలో ఆ వృత్తికి సంబంధించిన వారిని, సంబంధించని వారిని కూడా ఆ సొసైటీలలో చేర్చడం జరుగుతుంది. కనుక, tappers కానివాళ్ళను, ఆ వృత్తికి సంబంధించని వాళ్ళను ఆ సొసైటీలలో ఉండకుండా చేయాలని కోరుతున్నాను. ప్రత్యేకంగా శ్రీ కొండాలక్ష్మన్ గారు మంత్రి అయిన తరువాత ఈ విషయం ముఖ్యంగా చెప్పవలసిన అవసరం ఉన్నదని అనుకొంటున్నాను. చేనేత సహకార సంఘాలలో హరిజన చేనేత కార్మికులు ఉంటే దానికి వీలులేదని వాటి కులము వేరు అనేవిధంగా చాలా రోజులనుంచి చెపుతూ ఉన్నట్లుగా నాకు తెలుసు. మిరియాలగూడెం మొదలయిన ప్రాంతాలలో హరిజనులను ఈ చేనేత సహకార సంఘాలలో చేరనివ్వలేదు. అదేవిధంగా ఇప్పుడు కల్లుగీత పారిశ్రామిక సొసైటీలు ఉన్నాయి. వాటిలోకూడా, ఆ వృత్తికి సంబంధించని వాళ్లను ఉండకుండా చేయాలని కోరుతున్నాను. ముమ్ముందు ఆ విధంగా ఉండకుండా చేస్తారని ఆశిస్తున్నాను.



అదేవిధంగా ఈ సొసైటీలలో బకాయీ దార్లందరుకూడా చేరుతున్నారు. ఇదివరకు ముస్తాజర్లుగా ఉండి వేలు నష్టము కలిగించి, బకాయీలు పెట్టిన వారంతా ఈ సొసైటీలలో చేరుతున్నారు. Co-operative Rules ప్రకారం బకాయీలు పెట్టినవాళ్లు సొసైటీలలో మెంబర్లుగా ఉండకూడదనిఉన్నది. కనుక ఈ నియమంకూడా పాటించేటట్లు చూడవలెనని కోరుతున్నాను. అంతేకాదు. రాజకీయాలలో తిరిగేవాళ్ళు, రాజకీయ సంబంధీకులు, ఈ Tappers కులానికి సంబంధం లేనివాళ్ళుకూడా, ఈ group system సొసైటీలలో చేరి వాటిని క్రిందుమీద చేయడము, లాభాలు సరిగా చూపించకపోవడము నష్టాలనుచూపించడము అనేది 1957-58 నుంచి కూడా చూస్తూ వస్తున్నాము. Groups ఇచ్చిన సొసైటీలలో అన్నిటిలోకూడా నష్టం వస్తున్నట్లుగా రంగారెడ్డిగారు ఆ మినిస్టరుగా ఉన్నప్పుడు మనకు చెప్పడం జరిగింది. అందువల్ల గ్రామాలలో ఏ గ్రామానికి ఆ గ్రామం సొసైటీలక్రింద ఇచ్చినట్లయితేనే ఆ tappers లాభపడతారు అనేది ఆలోచన చేస్తామని చెప్పారు. అయితే ఈ rules ప్రకారంగా, బకాయి పడినవారు, వేలంపాటల్లో పాల్గొన కూడదని సొసైటీలలో ఉండకూడదని ఉన్నది. లక్షల కొలది బకాయీలు అయినప్పటికీకూడా, ఇప్పటికీ వారు వేలములో పాల్గొనడం జరుగుతూ ఉన్నది. ముమ్ముందు ఇటువంటిది మాత్రం జరగకుండా, కొత్తవారే అందులో పాల్గొనేటట్లున్నూ, అదే కులానికి చెందిన వారికే అది చెందేటట్లు చూడాలని కోరుతున్నాను. ఈ group system సొసైటీలు గురించిఉదాహరణకు కరీంనగర్ సొసైటీ ఉన్నది. అది 1957-58లో ఇచ్చారని అనుకొంటాను. దానికి 48 వేలు లాభము వచ్చిందని గ్రామాలలో చెప్పుతున్నారు. వాళ్ళ accounts లో ఆ విధంగా ఉన్నది. అక్కడ గ్రామాలను పొందుపాటు చేశారు. Tappers లాభపడవలెననే ఉద్దేశంతో, వారికి సొసైటీలు ఇస్తేలాభపడతారని సొసైటీలు ఇస్తున్నారు. వేలములలో contractors వేలము పాటలు పెట్టుకొనివచ్చి గ్రామాలను కొంతలాభం చూచుకొని పొందుపాటుచేసిన విధంగానే ఈ సొసైటీల విషయంలోకూడా గ్రూపు సొసైటీలుపెట్టే లాభం చూచుకొని గ్రామాలను పొందుపాటు చేయడం అనేది జరుగుతుంది. వాళ్లు చెప్పిన ధరకు కాకుండా, ఏ గ్రామానికి ఎంతఅయితే ఉంటుందో దానికి ఆవిధంగా, ఏ గ్రామానికి ఆగ్రామానికి తగిన విధంగా పొందుపాటు చేయడం జరుగుతుంది. కరీంనగర్ సొసైటీలో అన్ని గ్రామాలను పొందుపరచారు. ఆ సందర్భములో town లో రూ. 41,219-89 న. పై.లు నష్టం వచ్చినట్లు వాళ్ళు accounts చూపించారు. ఆ town వాళ్ళు ఇంకా ఒకటి చేస్తున్నారు. ఆ town లో ఉన్న అడ్డల్లో ప్రతిరోజు ఒక అడ్డన్నా వసూలుచేస్తే 90 రూపాయలు వస్తాయి. ఆ అడ్డన్నా వాళ్ళు accounts లో జమచేయడం లేదు. దానిని కల్లులో

మందులు కలపడానికిగాను ఎత్తిపెట్టు కొంటున్నారు. ఆ విధంగా accountsలో చూపించడం illegel కాబట్టి అది వేరే కాతాలో జమకట్టుకొని దానితో మందులు కొని కల్లులో కలుపుతున్నారు. ఆ 90 రూపాయలు అందుకు గాను నిల్వచేస్తున్నామని చెప్పడం జరుగుతుంది. అయితే town లో 41,219.89 న. పై. లు నష్టం వచ్చింది. గ్రామాలలో ఏమో చాల లాభము వచ్చింది. కాని ఆ లాభాలనుగాని ఈ నష్టాలనుగాని చూపించకుండా అక్కడి కక్కడికి సరిపోయిందని, లాభ నష్టములు ఏమీలేవని అన్నారు. గ్రామాలలో ప్రజలకు పొందుపాటుచేసిన సందర్భములో వాళ్ళు బాగా లాభ పడుతున్నారు. అయితే ఈ కరీంనగర్ town అనామతు నడిపినప్పుడు town లో నష్టము వచ్చింది. కాని చివరికి అక్కడి కక్కడికి సరిపోయింది. నష్టంలేదు, లాభంలేదు అని చెప్పారు. గ్రామాలలో మొత్తం 43 వేలు లాభము వచ్చినా, town లో వచ్చిన నష్టమును ఒక తీరుగా చూపించి చివరికి లాభనష్టములు లేవన్నారు. దీనివల్ల జరిగిందేమిటంటే, town లో ఉన్నవాళ్ళు లాభం పొందడం, గ్రామాలలో ఉన్న share-holders కు ఏమీ రాకపోవడము జరిగింది. అక్కడ కరీంనగర్ సొసైటీలో తిరగడానికని ఒక జీప్ పెట్టారు. ఎక్కడ ఏ గ్రామాలలో అయితే గ్రూపులు పెట్టారో, ఆ ప్రాంతాలలో ఎటుపోయినా మూడు మైళ్ళ కంటె ఎక్కువలేదు. ఆ మూడు మైళ్ళు తిరగడానికని ఒక జీప్ పెట్టారు. ఆ జీపుకై రు. 3,242.69 న.పైసలు పెట్రోలుకై ఖర్చుపెట్టారు. దాని repairకి గాను రు. 1,934.40 న. పైసలు ఖర్చుపెట్టారు. ఎటుపోవలసినా మూడు మైళ్ళు లోపే పోవలసియుంటుంది. అందులో సొసైటీక్రింద అవిలేకుండానే పొందుపాటు చేయడం జరిగింది. పొందుపాటు చేసినతరువాత ఈ జీపు repair కు, మూడువేలకు పైన పెట్రోలుకు ఎందుకు పెట్టారో అర్థంకావడం లేదు. ముఖ్యంగా మన గ్రామాలలో పొందుపాటు చేసినతరువాత వాళ్ళు నెల డబ్బు ఏవిధంగా అయితే శాళీలలో తెచ్చి కడుతున్నారో, అదేవిధంగా సొసైటీలో కట్టడం కూడా జరుగుతున్నది. ఈవేళ మొత్తం 5,288 రూపాయలు జీపు ఖర్చు చూపించారు. ఈ జీపు ఖర్చు ఇంత అని, ఇతరత్రా 41 వేలు నష్టము అని, అంతా కలిసి అది పంచుకోవడము, తినడము జరిగింది. దీనివలన గ్రామాలలో ఉండే tappers కు నష్టం రావడం, లాభం రాలేదని వారితో చెప్పడం జరిగింది. అందువల్ల ఈ గ్రూపు సిస్టం ఎక్కడైతే ఉన్నదో అక్కడ నిజమైన tappers కు, అంటె ఎవరైతే చెట్టు ఎక్కి కల్లు గీస్తారో వాళ్ళకు లాభము లేకుండా పోతోంది. కాబట్టి ఈ గ్రూపు సిస్టం తీసివేసి ఏ గ్రామానికి ఆ గ్రామ సొసైటీ ఇచ్చినట్లయితే tappers బాగుపడతారు. మున్ముందు ఆవిధంగా చేయాలని చెబుతున్నాను. పోయిన సంవత్సరం మినిష్టరుగారు ఈ లెక్కలు ఇచ్చేటప్పుడు వారి speech లో 15 గ్రూపు సొసైటీలు, 185 individual



గ్రామాల సొసైటీలు ఇచ్చినట్లు చెప్పారు. Allot చేసిన వాటిలో 23 గ్రామాల నుంచి tappers రాకపోవడంవల్ల, వాటిని తిరిగి వేలం వెయ్యడం జరిగిందన్నారు.

అయితే ఎందుకు tappers రాలేదో ఆలోచించారా? ఆ గ్రామాల వాళ్లకు అవసరంలేదా? ఆ డబ్బు కట్టి తీసుకోగలుగుతారో, లేదో విచారించి చేశారా? మేము దాదాపు 150, 200 అప్లికేషన్సు పంపించాము. వీరంతా సొసైటీస్ కావాలని కోరుతున్నారు. మేము యమ్. యల్. ఏస్ లు నల్లగొండ, కరీంనగర్ జిల్లాల గ్రామాల నుంచి లిస్టు యిస్తే అందులో నుంచి ఒకటి రెండు తప్ప ఏవీ తీసుకోలేదు. ఈ 23 గ్రామాలవారు రానప్పుడు తిరిగి ఇతర గ్రామాల వారు ఎవరైతే అప్లికేషన్సు పెట్టుకొన్నారో, వారిని పిలిచి కనీసం ఈ సొసయిటీలో వేలము వేసి ఆ సొసయిటీలకు యివ్వడం జరగలేదు. ఈవిధముగ ఆలోచించకుండ మనవారు చెప్పారుకదా అని గబగబ పేర్లు పెట్టించడం, అవి వేలములో పోకపోవడం, అది జరగకూడదు. ఎక్కడ నుంచి అప్లికేషన్సు వచ్చినవో చూడాలి; యమ్. ఎల్. ఏస్. పెట్టారు కాబట్టి, ఫలాని పార్టీవారికి చెందారు కాబట్టి ఆ అప్లికేషన్సుకు యివ్వకూడదనే దృక్పథంతో చూడకూడదు. అదే విధంగా మహబూబ్‌నగర్ సొసయిటీ ఉన్నది. అక్కడ కూడ ఒకే కుటుంబము వారు, సత్తార్ కుటుంబమువారు, ఆ సొసయిటీలలో ఎక్కువ మంది ఉన్నారు. వారు 3 లక్షలు ప్రభుత్వానికి బకాయి ఉన్నట్లు విన్నాను. ఈ సంవత్సరం 3 లక్షలు నష్టము వచ్చినట్లు చెబుతున్నారు. ఈ కరీంనగర్ సొసైటీ జమాఖర్చు లెక్కలు నేను చూచాను. ఆ లెక్కలు చూస్తే మహబూబ్‌నగర్ సొసయిటీలో కూడ అదేవిధంగా చూపించారేమోనని అర్థము అవుతుంది. మహబూబ్‌నగర్ సొసయిటీకి 2 లారీలు, 1 జీపు ఉన్నవి. అవి సొసయిటీవి కావు, తమ స్వంతానివి అని చెప్పుకొనుట జరిగింది. సొసయిటీ డబ్బు పెట్టి కొన్నారో లేదో గాని, సొసయిటీ పేరుతో అవి తిరుగుతున్నాయి. ఈ గ్రూపు సిస్టమ్ పెట్టుట వల్ల ఆవిధంగా పెద్దపెద్ద ముస్తాజర్లు, ఆ సొసయిటీలలో చేరి, tappers కు అవకాశం లేకుండ చేస్తున్నారు. ఈ గ్రూప్ సిస్టమ్ లేకుండ ముందు ఇచ్చే సొసయిటీస్ ఏ గ్రామానికి ఆ గ్రామంవారికి యివ్వడం అవసరం. తరువాత వారి వద్ద లెక్కలు సరైనవికావు అనుకొంటాను. కరీంనగర్ లెక్క చూడండి. రు. 90 లు అడ్డా పన్ను వేరే జమకట్టడం జరుగుతుంది. అది రిజిస్ట్రారు గారి దృష్టికి వచ్చింది. వారు ఏమి చేశారో అర్థముకాదు. ఆ లెక్కలు క్రిందా మీదా, గోల్‌మాల్ చేయడం వారికి బాగా తెలుసు. ఈ ఆఫీసర్సు కూడ వారితో కలిసి ఉంటారు కాబట్టి ఆవిధంగా చేస్తారు.

ఎక్సైజు మరియు లఘుపరిశ్రమశాఖల మంత్రి (శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ): కమ్యూనిస్టులు కోరిన గ్రామాలలోకూడ సొసైటీలు యివ్వడం జరిగింది. అక్కడ కూడ ఎట్లా జరిగిందో చెబితే మాకు మార్గదర్శకంగా ఉంటుంది.